

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
12 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


## తెదేపా గూటికి 'మాగుంట' కుటుంబం

- త్వరలో చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం
- ఒంగోలు ఎంపి అభ్యర్థి బరిలో మాగుంట రాఘవరెడ్డి
- మీడియాతో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి స్పష్టం
- మాగుంట నివాసంలో జిల్లా తెదేపా ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలకు ఆత్మీయ అల్పాహార విందు
- రాఘవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం: దామచర్ల జనార్ధన్







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలుగు దేశం పార్టీలోకి వెళ్లనున్నారు. ఇటీవల కాలంలో వైసీపి సభ్యత్వానికి రాజీనామా చేసిన మాగుంట సోమవారం టిడిపిలోకి వెళ్లనున్నట్లు మీడియా సమక్షంలో ప్రకటించారు. ఈ క్రమంలో రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నియోజకర్గ ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం తాజా రాజకీయాలపై చర్చించుకున్నారు. అనంతరం మీడియాతో మాగుంట మాట్లాడుతూ త్వరలో మాగుంట కుటుంబం తెలుగుదేశం పార్టీలోకి వెళ్లనున్నట్లు తెలియజేశారు. త్వరలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలోకి చేరుతానని తెలిపారు. వయసు రీత్యా తాను



పోటీ నుంచి తప్పుకొని నా కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఒంగోలు ఎంపి అభ్యర్థిగా బరిలోకి దించుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మాగుంట కుటుంబాన్ని ఆదరించిన ప్రకాశం జిల్లావాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇక ముందు కూడా నా కుమారుడును ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు ఎప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మాగుంట అందరి వాడు అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాగుంట కుటుంబం జిల్లా ప్రజల మన్ననలు పొందారన్నారు. టిడిపిలోకి వస్తున్న మాగుంట కుటుంబానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డిని మిగతా 3లో

## అబద్ధాల పుట్ట.. మేదరమెట్ల సభ

**జగన్‌కు పది లక్షల కోట్ల దోపిడీ లక్ష్యం - ప్రజా విశ్వాసం లేక తుస్సుమన్న సభ**

**అభివృద్ధిని గాలికొదిలిన జగన్‌రెడ్డి - నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే గొట్టిపాటి**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేదర మెట్లలో ఏర్పాటు చేసిన సిద్ధం సభ ప్రజా విశ్వాసం కోల్పోయి వెలవెల పోయిందని జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు మండలం లోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు గల ఎమ్మెల్యే గొట్టిపాటి అతిథి గృహంలో సోమవారం మండలంలోని మామిళ్ళపల్లి కుందుర్రు. పరిటాలవారి పాలెం, మక్కెనవారిపాలెం, అడవిపాలెం కామేపల్లి గ్రామాల క్లస్టర్ ఇన్చార్జులు బూతు లెవెల్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మేదరమెట్లలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన 'సిద్ధం' సభ జనాలు లేక వెలవెలపోయిందని గ్రాఫిక్ మాయాజాలంతో లక్షల మంది జనాలు వచ్చినట్లు కనికట్టు ప్రదర్శించారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని జగన్ మాయ మాటలకు కాలం చెల్లిందని 10 లక్షల కోట్లు దోపిడీ ఎజెండాగా జిల్లాకు ఒక ప్యాలెస్ మిగతా 3లో

- ప్రజాదరణ కోల్పోయిన సీఎం జగన్
- మరోసారి ప్రజలను మోసగించేందుకే సభ
- సభలో చూపించిన జనమంతా గ్రాఫిక్స్
- గ్రీన్ మ్యాట్‌లో లక్షలాది జనం వచ్చినట్లు మార్ఫింగ్
- బస్సుల్లో బలవంతంగా జనం తరలింపు
- మద్యం, పలావుతో జనం మెప్పు పొందలేరు
- జగన్ పాలన కుంభకోణాలమయం
- మేదరమెట్ల సభలో జగన్ అబద్ధాల విషపు జల్లు
- తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



## 'సిద్ధం' సభ అంతా గ్రాఫిక్స్

పర్చూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ అంతా గ్రాఫిక్స్ అని, సైకో జగన్ ను సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈ మేరకు ఆయన మీడియా తో మాట్లాడారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఎన్ని చేసినా జనం రావట్లేదనే గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. సిద్ధం సభకు మీడియాకు అనుమతి లేదంటూ పోలీస్ అధికారులతో నోటీసులు ఇచ్చారని దీనికి ప్రధాన కారణం గ్రాఫిక్స్ బాగోతం బయటపడు తుందనే మీడియాను రానివ్వలేదన్నారు. జగన్ మద్యం పలావు పొట్లాలు చూపి జనం మెప్పు పొందలేరన్నారు. సిద్ధం సభల పేరిట సామాన్యులపై సీఎం జగన్ యుద్ధం ప్రకటించారని, సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు తొలగిస్తామని మిగతా 3లో

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

- బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి అమలు
- నగదు, మద్యం, బిర్యాని ప్యాకెట్లతో సిద్ధం అంటున్న జగన్
- రాష్ట్ర ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టేలా వైసిపి, టిడిపి, జనసేన అడుగులు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నేతృత్వంలోని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకొని దేశంలో లౌకికత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను, స్వాతంత్రాన్ని కాపాడుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు నిచ్చారు. సిపిఐ ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అన్ని రాజకీయ పార్టీలను బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం మిగతా 3లో



## 489 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెదేపా, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 489 వ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## పాండురంగ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వి హెచ్ పి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలురోడ్డు లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో శివ నామా సంకీర్తన, రామ నామా సంకీర్తన చేశారు. తదనంతరం రజిని మహిళలకు పండు తాంబూలం వితరణ చేసి రాధా కృష్ణల చిత్రపటం పూజారి కేశవాచార్యులకు అందించి విశ్వహిం దు పరిషత్ సంస్థ యొక్క సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో సింగారావు, గృహలక్ష్మి, లలి త,కళ, శివ, మల్లీశ్వరి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నా రు.

## శ్మశానవాటిక స్థలం కొరకు అర్జీ



బాపట్ల, మేజర్‌న్యూస్: దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో బాపట్ల మండలం మూలపాలెం పంచాయతీ, గాదే వెంకటరెడ్డి కాలనీ వాసులు శాశ్వత శ్మశాన వాటిక స్థలం కొరకు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కి అర్జీ అంద జేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని తెలిపారు అర్జీదారులు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కోఆర్డినేటర్ రామలక్ష్మి, అభి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుదే రాజారావు, అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు, పత్రి కోటయ్య బాపట్ల జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్లోకాలు, గీతాలు, చాలీసా పోటీల బహుమతుల ప్రధానం



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం గుడిపూడి గ్రామంలో హిందూ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాలు, హనుమాన్ చాలీసా,భక్తి గీతాల పోటీలు నిర్వహించారు.మద్దాల జయ భారతీలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులకు చక్కగా నేర్పారు. మూడు విభాగాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, కొండపాటూరి వేణు,గ్రంధి నాగేంద్రరావు పాల్గొని పిల్లలను అభినందించారు.

# అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చే ప్రతి అర్జీలను నిర్దేశించిన గడువులోగా అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీల ద్వారా వినతి పత్రాలు సమర్పించారు. తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిని పరిశీలించి, విచారించాలని అధికారులను ఆన్ లైన్ ద్వారా మండలస్థాయి అధికారులకు సూచించారు.సమగ్ర భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ స్పష్టం చేశారు.విధి నిర్వహణలో అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. స్పందన కా ర్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జీవితం విద్యతోనే సాధ్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమాజంలో విలువలుతో కూడిన జీవనం సాగాలంటే,అది విద్యతోనే సాధ్యమవుతుందని కార్తీక్ ఫౌండేషన్ అధినేత నండూరి కార్తీక్ అన్నారు.సోమవారం భట్టిప్రోలు మండలం పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్తీక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పరీక్ష ప్యాడ్,పెన్ను,పెన్సిల్,ఎరేజర్ చక్మర్, స్కేల్,పదో తరగతి విద్యార్థులకు నండూరి కార్తీక్ అం దించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అందుకు తోడుగా తన వంతు సహకారంగా వేమూరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థులు అందరికీ తోడ్పాటు అందిస్తున్నా మ్మన్నారు.కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాలలో ఎటువంటి విపత్తులు సంభవించిన కార్తీక్ ఫౌండేషన్ తోడు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహ బూబ్ బాషా, ఉపాధ్యాయులు వై.వి కె మూర్తి, అంబటి యాకోబు,నాగజ్యోతి, ప్రమీలరాణి,కార్తీక్ ఫౌండేషన్ సభ్యు లు యన్నం సురేష్,దాసరి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసిన ఎంఈవో లాజర్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్ అన్నారు. సోమవారం గుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్, తురుమెళ్ళ నవీన్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్, హెచ్ఎం కవిత చేతుల మీదుగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. హాల్ టికెట్ల తో పాటు గణిత ఉపాధ్యాయుడు రాంబాబు విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా లాజర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా శ్రద్ధతో పరీక్షలు రాపించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపై కూడా ఉంది అని ఆయన అన్నారు. ఈ హై స్కూల్ నుండి 166 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు అందరికీ ముందుగా నా తరపు నుండి అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు.

# ముత్తూట్ మనీ లిమిటెడ్ కార్యాలయ ప్రారంభోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ముత్తూట్ ఫైనాన్స్ అనుబంధ సమస్థ అయిన ముత్తూట్ మనీ కార్యాలయాన్ని భట్టిప్రోలు లోని చావలి బస్టాండ్ సెంటర్ సమీపంలో సోమవారం భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతులు,ప్రజలు ముత్తూట్ మనీ కార్యాలయంలో సేవలు పొందవచ్చునన్నారు.విజయవాడ రీజనల్ మేనేజర్ కుర్రా హరికృష్ణ మాట్లాడుతూ మా సంస్థలో అతి తక్కువ రేట్లతో రుణాలు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల ధర్మేంద్ర, చిట్యాల హనుమంత రెడ్డి,భూపతి కిరణ్ కుమార్,షేక్ మీరాసాహెబ్,గుడిసె చందన్ కుమార్,మైనేని సత్యనారాయణ(భీమయ్య)తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా టి.పి.వితలేస్వర్



బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడ ఏసీబీ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బధిలీలలో భాగంగా బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా బదిలీ అయినా టి.పి.వితలేస్వర్ మార్చి 11న సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## 30 వ వారంకు చేరుకున్న రాజన్న ప్రసాదం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసీపీ నాయకులు కొక్కిలిగడ్డ రామరాజు ఆధ్వర్యంలో కర్లపాలెం గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి సహకారంతో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 30 వ వారంకు చేరుకొంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సర్పంచ్ నక్కా లలితకుమారి సహకారంతో పేదలు బాటసారులు, వృద్ధులు 250 మందికి చికెన్ బిర్యానీ, కలియా, మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తాతపూడి మనోహర్, పిట్ల భలారెడ్డి,శ్రీకాంత్ ,ఎట్రా దుర్గారెడ్డి ,శ్రావణ్ , యాసిన్ ,బల్లారెడ్డి పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఒక్కపూట హాజరు పాత పద్ధతిని కొనసాగించాలి శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు ఉదయం, మధ్యాహ్నం పనిచేస్తున్న ప్రాంతాల్లో తప్పనిసరిగా ఫోటోలు తీసుకోవాలనే పద్ధతిని తక్షణమే ఉపసంహరించుకో వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ డిమాండ్ చేశారు.బాపట్ల పట్టణం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి వచ్చిన ఉపాధి కూలీలు పరగడుపున వచ్చి మధ్యాహ్నం వరకు ఉండాలంటే ఆకలి బాధకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని అందువల్ల రెండు పూటల హాజరు విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే ఒక పూట హాజరు వేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కొంతకాలం పని ప్రదేశాల్లో కూలీలకు పని చేయుటకు అవసరమైన పలుగు, పారా, తట్ట, పనిముట్లు ఇచ్చేవారు ఎండ తీవ్రతకు టెంట్లు, త్రాగునీరు, మజ్జిగ, ప్రాథమిక చికిత్స మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచేవారన్నారు. అన్ని పూర్తిగా తగ్గించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం సక్రమంగా నిధులు కేటాయించకుండా మోడీ తూట్లు పొడిచి కూలీలకు తీరని ద్రోహం చేస్తున్నారు గ్రామీణ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు వివిధ రకాల చేతి వృత్తిదారులకు పనులు లేని సమయంలో ఉపాధి కొరకు కేంద్రంలో సిపిఐ,బికేఎంయు పార్లమెంట్ లో చట్టం చేయిస్తే దాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని బాపట్ల జిల్లాలో ఏ మండలంలోనూ సక్రమంగా 100 రోజులు పనిచేస్తున్న దాఖలా లేవని. జిల్లా అధికారులు చెబుతున్నా అన్ని కాగితాలకే పరిమితం అన్నారు కనీసం చేసిన పనికి సక్రమంగా డబ్బులు ఇవ్వని గ్రామాలు ఉన్నాయని. అధికారులు క్షేత్రస్థాయిలో పని ప్రదేశాలను పరిశీలించి జాబు కార్డు ఉన్నా లేకున్నా పని కల్పించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించి వారికి సక్రమంగా వసతులు కల్పించి ఒక్క పూట ఫోటో హాజరు పాత పద్ధతి పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల యేసురత్నం, ఫణీంద్ర, శీను, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ‘సిద్ధం’ సభ అంతా గ్రాఫిక్స్

**మొదటి పేజీ తరువాయి** భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలు ఇచ్చి, నేడు హామీలు నిలబెట్టుకున్నానన్న జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడని మడం తిప్పారన్నారు. సంక్షేమానికి బడ్జెట్‌లో జగన్ 15% ఖర్చు చేయగా.. చంద్రబాబు 19% ఖర్చు చేశారని వివరించారు. బాబాయి గొడ్డలివేటు పాపంతో పులివెందులలో ఎలా గెలుస్తావో చూసుకోవాలన్నారు. జగన్ కల రూ.10 లక్షల కోట్ల దోపిడీ.. జిల్లాకొక సొంత ప్యాలెస్ నిర్మాణమేనని ఆరోపించారు.

ప్రజా విశ్వాసం కోల్పోయినందునే సభకు నిండా లక్ష మంది కూడా రాలేదన్నారు. తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం అన్నారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. మాట తప్పి మడమతిప్పాడన్నారు. హామీ అమలు చేయని జగన్ ఓటు అడిగే హక్కు కోల్పోయాడన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడని, నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ చెడిపోయి 30 వేల మంది ప్రాణాలు పోయి, వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయన్నారు. నాసిరకం మద్యంతో జగన్ లక్ష కోట్లు కమిషన్ కొట్టేశాడని, అందుకే డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారని విమర్శించారు. 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పాడన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాట తప్పాడని, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000 పెంచుతానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి.. రూ.64 వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపి ప్రజలకు షాక్ ఇచ్చారన్నారు.ఇసుక సరఫరాపై మాట తప్పి, ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50 వేల కోట్ల కుంభకోణం చేశాడని,40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టాడన్నారు.

ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీ ఇచ్చి, అమ్మ ఒడికి రూ.13,000 వేలే ఇచ్చి,నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడన్నారు. ఫీజు రీయం బర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా.. దాన్ని జగన్ 9 లక్షలకే కుదించి 7 లక్షల మంది విద్యార్థులను చదువులకు దూరం చేశారన్నారు. రైతు భరోసాకు రూ. 12,500 హామీపై మాట తప్పాడన్నారు. రాష్ట్ర నిధుల నుండి రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు. కేంద్రం ఇచ్చేరు రూ.6,000 తానే ఇచ్చినట్టుగా అబద్ధాలు చెబుతున్నాడని ఇది రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఒక్కో రైతుకు లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చిన రైతు రుణమాఫీని రద్దు చేసి రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు.

పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానని మాయ మాటలు చెప్పి దేశంలో అధిక రేట్లతో ప్రజలపై భారం వేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను నిలిపాడన్నారు. 25 లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా ఇస్తానని పేదల అప్పులు పాలు చేసి,సెంటు పట్టా పేరుతో రూ.7వేలకోట్లు కుంభకోణం చేశాడన్నారు.

ఇలా 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు. మడమతిప్పాడని పేర్కొన్నారు. 99% హామీలు అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడన్నారు.

పంచాయతీలు, మున్సి పాల్టీలకు కేంద్రం పంపిన 12వేల కోట్ల నిధులను జగన్ దారి మళ్లించి స్థానిక సంస్థల్ని నాశనం చేశాడని మండిపడ్డారు. ప్రజల్ని మోసం చేయడానికి, మాయ చేయడానికి మేదరమెట్లకు 6 జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుండి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో వంద కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారని,అయినా సభ వెలవెలబోయిందన్నారు. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారని,జగన్ ది వాపే గానీ... బలం కాదని తేలిపోయిందన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

**మొదటి పేజీ తరువాయి** లక్ష్యంగా బిజెపి వచ్చే ఎన్నికలకు సన్నద్ధమవుతుందన్నారు. పదేళ్ల తర్వాత బిజెపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. దేశంలో కొత్తగా ఒక్క చెప్పుకోదగ్గ పరిశ్రమ రాలేదన్నారు. ఉన్న మూతపడ్డాయని అన్నారు. ఉపాధి లేక,కార్మికులు ఉద్యోగులు పడ్డారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇస్తామన్న ఎన్నికల హామీని మోడీ ప్రభుత్వం ఏనాడో మరిచిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తుందన్నారు. ఈ పాటికే ఎల్ఐసి,రైల్వే, పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు ప్రైవేట్ పరం చేస్తుంది అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేదన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై ఆంక్షలు విధిస్తూ, ఉగ్రవాదుల కన్నా హీనంగా దాడి చేయిస్తుందన్నారు. బిజెపి పాలనలో రైతన్న ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. వ్యవసాయానికి రెట్టింపు ఆదాయం ఎక్కడ అని ప్రశ్నించారు. కార్మికుల 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వారిని కట్టు బానిసలుగా మార్చారన్నారు.

వచ్చే ఎన్నికలలో బిజెపిని ఇంటికి పంపకపోతే బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలు చేస్తానన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఈ మూడు పార్టీలలో ఎవరికి ఓటు వేసినా అది బిజెపికే లాభిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావ్, ఎస్‌డి యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పుట్ట.. మేదరమెట్ల సభ

**మొదటి పేజీ తరువాయి** కట్టుకోవాలనుకుంటున్నారని విమర్శించారు, మద్యపాన నిషేధం చేపట్టాకే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ మాట తప్పి మడమ తిప్పాడని అన్నారు. నాసిరకం మద్యంతో 30 వేల మంది ఆడపడుచుల పుస్తెలు జగన్ రెడ్డి తెంచాడని దుయ్యబట్టారు. మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ మాట తప్పారని అధికారంలోనికి రాగానే వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను నట్టేట ముంచారని విమర్శించారు. ఉచిత ఇసుకను రద్దుచేసి 50 వేల కోట్ల కుంభకోణం చేశారని, 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోయారని విమర్శించారు.

టిడిపి ప్రభుత్వం చేపట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవసరం ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు, మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, చేవూరి వాసిరెడ్డి గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఎలక్ట్రోల్ బాండ్ల వివరాలు వెంటనే తెలపాలి




**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్**

**ఒంగోలులో ర్యాలీ, ఎస్.బి.ఐ వద్ద నిరసన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బిఐ వెంటనే ఎలక్ట్రోల్ బాండ వివరాలు తెలపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. ఎస్‌బిఐ ఎలక్ట్రోల్ బాండ్ల వివరాలు తెలిపేందుకు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ నుండి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్బిఐ మెయిన్ శాఖ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీలతో పాటు, ఇతర రాజకీయ పార్టీలకు ఎన్నికల నిధులను భాగంగా ఎస్బిఐకి ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో ఇచ్చేయన్నారు. ఈ నగదు ఉపయోగించుకొని అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు గెలిచేందుకు ప్రయత్నిస్తు న్నాయి అన్నారు. కార్పొరేట్ శక్తులు వారి నల్లధనాన్ని ఇలా వైట్‌గా మారుస్తూ ఎన్నికల అనంతరం తగిన విధంగా లబ్ధి పొంది ఎందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈపాటికే రాజకీయ పార్టీలు, కార్పొరేట్ శక్తులు రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయన్నారు. ఈ విషయమై సుప్రీంకోర్టు ఏ ఏ పార్టీకి ఎంతెంత నగదు ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో ఇచ్చారో బహిర్గతం చేయాలని ఆదేశించారు అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా వెంటనే ఎస్.బి.ఐ ఎలక్ట్రోల్ బాండ్ల వివరాలను తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ఆర్ వెంకట్రావు, పివిఆర్ చౌదరి, అందె నాసరయ్య,ఎస్ డి యాసిన్, కే వీరారెడ్డి, వి హనుమారెడ్డి,ఆర్. రామకృష్ణ, సయ్యద్ మౌలాలి, పి. ప్రభాకర్,యం. రమేష్,యం. విజయ పాల్గొన్నారు.

# తెదేపా గూటికి మాగుంట కుటుంబం

**మొదటి పేజీ తరువాయి** అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని దామచర్ల హామీ ఇచ్చారు. మాగుంట అల్పాహార విందులో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావుతో పాటు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, మార్కాపూరం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్‌బాబు, యువ నాయకులు దామచర్ల సత్య, ఒంగోలు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వర్‌రావు, ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాస్‌రావు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.



# సిద్దం సభలో మరణించిన మురళీ కుటుంబాన్ని ఆదుకుంటాం



**రూ.10లక్షలు ప్రభుత్వం మంజూరు చేసేలా చర్యలు**

**భౌతిక కాయానికి బాలినేని నివాళి, రూ.3లక్షలు స్వంత నిధులు తక్షణ సహాయం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తూ సిద్ధం సభలో ప్రమాదవశాత్తు మరణించిన యు. మురళి కృష్ణ భౌతిక కాయాన్ని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయంగా రూ 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందనీ, మృతుని భార్యకు ఉద్యోగ సౌకర్యం కల్పిస్తామని, వారికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వారి కుటుంబానికి తమ వంతుగా రూ 3 లక్షల రూపాయలు స్వంత నిధులు తక్షణ సహాయం అందచేశారు.

## ప్రజలకు అన్యాయం చేస్తున్న తీరు దురదృష్టకరం: ఎంపీటీసీ తాండ్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో ఎంపీపీ యారం వనజ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం సోమవారం జరిగింది. నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తన సెగ్మెంట్ పరిది లోను, అదేవిధంగా మండలంలోనీ పలు అంశాలపై వివరణలు అడిగి ప్రతి అధికారి మండల ప్రజల హితం కోసం పాటుపడాలని కోరారు. ఈసందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ మండల పరిషత్ పాలక మండలి ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు ఇవ్వకుండా వారి వారి గ్రామాలలో ఎంపీటీసీలను అసమర్ధులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని దుయ్యబట్టారు. తమకు నచ్చిన కొంత మంది ఎంపీటీసీలకు మాత్రమే నిధులు ఇచ్చి మిగతా గ్రామాల ప్రజలకు రెండున్నర సంవత్సరాల నుండి అన్యాయం చేయ టం హేయమైన చర్య అని ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. ఎన్నికల స్టంట్ అనుకోవాలో లేక ఎంపీపీగా ఉన్న దళిత మహిళా సోదరిని దూరంగా ఉంచి అవమాన పరచటం సరైన పద్ధతి కాదు అని పదే పదే గుర్తు చేసిన ఫలితమో తెలియదు కానీ ఎంపీపీ యారం వనజాను కొంత మేర దగ్గరకు తీయటం సంతోష దాయకం అని తెలియ జేశారు. ఎంపీపీ గారికి ఇప్పటికైనా పూర్తి అధికారాలు ఇవ్వాలని కోరారు. తన సెగ్మెంట్ లోని ప్రజలకు మండల పరిషత్ నిధులతో సేవ చేయటం రాజ్యాంగం తనకు కల్పించిన హక్కు అని తెలియ జేశారు. పదేపదే అభ్యర్ధిస్తున్నప్పటికి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా తన సెగ్మెంట్ లోని కొత్త నందాయపాలెం, నల్లమోతు వారి పాలెం గ్రామాలతో పాటు మెజారిటీ గ్రామాల ప్రజలకు ఆన్యాయం చేయటాన్ని ఖండిస్తూ సర్వ సభ్య సమావేశంలో కుర్చీ ఎక్కి నిరసన తెలిపారు. తన సెగ్మెంట్ లోని ప్రజలతో పాటు మండలంలో వైసీపీ కి ఓటు వేసిన మెజారిటీ గ్రామాల ప్రజలకు మండల పరిషత్ నిధులు ఇవ్వకపోవడం మాత్రం బాధాకరమని తెలియ జేశారు. సమావేశంలో ఎంపీడీఓ నేతాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగదీష్ అకాల మృతి పార్టీకి తీరని లోటు



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తురిమెళ్ళ జగదీష్(53) మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి,ప్యోలీట్ బ్యూరో సభ్యులు,నక్కా ఆనందబాబు అన్నారు.అమృతలూరు మండలం పాంచాలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తురిమెళ్ళ జగదీష్ అనారోగ్యం తో బాధపడుతూ చనిపోయారు. సోమవారం జగదీష్ పార్ధివ దేహానికి ఆనందబాబు నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల పరిధిలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రవంక దర్శనంతో ఉపవాస దీక్షలు ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: రంజాన్ నెలవంక కనబడడంతో రంజాన్ నెల ప్రారంభమైందని సోమ వారం రాత్రి నుండి తరావి నమాజులు మొదలయ్యాయని రేపల్లె నియోజకవర్గ గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ తయ్యబ్ అహ్మద్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ రంజాన్ నెల ఎంత ఘనత గలది అంటే ప్రతి విశ్వాసి సంవత్సరమంతా పుణ్యం, శుభాలు, క్షమాభిక్ష, అనుగ్రహం, ఆరాధన, మార్గదర్శనం, బహుమానము, త్యాగము, విధేయత, సమానత్వము, దాన ధర్మాలు, అల్లాహ్ మెప్పు, స్వర్గపు శుభవార్త, నరకం నుండి విముక్తిని పొందే నెలఅని అన్నారు. ఈ నెలలో విశ్వాసి లో పరలోకపు చింతన ఏర్పడి తన ప్రభువు అయిన అల్లాహ్ ను వేడుకొనగా తన కోరికలను తీరుస్తాడు. అని ఆయన ఉద్బోధించారు. ఎవరైతే ఈనెలను పొంది ఇందులో సత్కార్యాలు చేస్తారో అల్లాహ్ వారికి దైవ మార్గంలో పోరాడి తన ప్రాణాన్ని కోల్పోయిన వానికంటే ముందుగా స్వర్గ , ప్రాప్తి ప్రసాదిస్తాడు. ఈ తరావి నవాజులో ఉలేమాలు హఫీజ్ సయ్యద్ సుహెబ్, సయ్యద్ హాన్ ఫి జాహీద్, మౌలానా నూరుద్దీన్, మసీదు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి మహాశివరాత్రి ఆదాయం రూ.23,92,457లు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా దేవస్థానం ఆదాయం 23,92,457 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజ నరసింహబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి బి.రమేష్ పర్యవేక్షణలో చైర్మన్,ఇఓ సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినది. ఈ సందర్భంగా హుండీల ద్వారా 13,64,996 పూజాటికెట్లు అమ్మకంద్వారా 1,98,160 లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా 2,05,800 అన్నదాన పథకానికి 3,43,267 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 84,598 ఉత్సవాల ఉభయదాతలు విరాళాలు 1,80,696 కళ్యాణోత్సవ చదివింపుల ద్వారా 14,940 రూపాయలు వచ్చినట్లు మొత్తం 23,92,457 రూపాయలు వచ్చినట్లు ఇఓ, చైర్మన్ తెలిపారు. అదేవిధంగా మహాశివరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన గ్రామస్థులకు అధికారులకు దేవస్థానం సిబ్బందికి భక్తులకు ప్రజలందరికీ దేవస్థానం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇఓ, చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మినేని చినఆది నారాయణ, ఇఓ గిరిరాజ నరసింహబాబు, దేవాదాయశాఖ అధికారి రమేష్, ముడుమాల నారాయణరెడ్డి, కె.వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూర్‌బాషా సంఘం నూతన కమిటీ ఏర్పాటు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాష్ట్ర నూర్ భాషా సంఘం జాయింట్ సెక్రెటరీ దూదేకుల ఆదాం కార్యాలయంలో నూర్ భాషా సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు నూతనంగా ఎంపికైన వారిలో బేస్తవారిపేట మండల అధ్యక్షులు బాబు సాహెబ్ బాబులయ్య, గౌరవ అధ్యక్షులు డి.కాసిం పీరా రిటైర్డ్ టీచర్ ఉపాధ్యక్షులు డి.ఖాదర్ వలీ, (కాలై) ఖాదర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.రసూల్ వలి, కోశాధికారి డి.బారాహిమామ్, సంయుక్త కార్యదర్శి డి.సిద్దయ్య నియమిస్తూ జిల్లా అధ్యక్షులు షేక్ మీరావలి నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర నూర్‌బాషా సంఘం జాయింట్ సెక్రెటరీ ఆదాం మాట్లాడుతూ రాష్ట్రంలో నూర్‌బాషా సంఘం వెనకబడి ఉందని అందరూ సమైక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని రాజకీయపరమైన పదవులు పొందాలంటే అందరూ సమైక్యంగా ఉండాలని రాబోయే ఎన్నికలలో మన నూర్‌బాషా కులానికి అన్ని విధాలుగా తోడ్పడే వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నూర్ భాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరావలి, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మీరా మొహిద్దిన్, షేక్ మస్తాన్ వలి, కాసిం సాహెబ్, షేక్ మురళి, వై.భద్రయ్య, షేక్ రజా బేగం, షేక్ జరీనా, డి.ఫాతిమా పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎన్నికల బాండ్లు వివరాలు వెంటనే బయట పెట్టాలి: సీపీఎం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆ పథకాన్ని రద్దు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఈ బాండ్ల ద్వారా ఏ రాజకీయ పార్టీకి ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారో ఈ నెల 6వ తేది కల్లా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బహిర్గతం చేయాలనీ సుప్రీం కోర్టు ఆదేశించింది. ఎస్‌బిఐ జూన్ 30 వరకు గడువు కోరటం దుర్మార్గం. ఎస్‌బిఐ తీరుకి వ్యతిరేకంగా టంగుటూరు ఎస్‌బిఐ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు అని అన్నారు. బిజెపి అందుకున్న రూ.6565 కోట్ల విలువ గల బాండ్లు ఎవరు ఇచ్చారు అనేది బయట పడుతుంది అనే భయంతో ఎస్‌బిఐని అడ్డు పెట్టుకొని వాయిదా కోరటం సుప్రీం కోర్టును కించ పరచటమే ఔతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టీ.రాము, వి.మోజెస్, టీ.సుబ్బారావు, టీ.నారాయణరావు, పి.రవికుమార్, ఎం.యానాది, కే.శ్రీనివాస్, పి.బాబురావు, జి. అంకయ్య, టీ.పాపారావు, ఐ.యేసు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు వెల్లడించాలి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే సుప్రీంకోర్టుకు వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మాబు డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని బ్రాంచీల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా సంతనూతలపాడు మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ అవినీతి ముసుగులో కార్పొరేట్ కంపెనీ నుంచి డబ్బులు తీసుకోవటానికి నేరుగా కాకుండా ఎన్నికల బాండ్ల రూపంలో తీసుకునే దానికి అటువంటి వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు . మిగతా రాజకీయ పార్టీల కు నిధులు రాకుండా అడ్డుకునే దానికి నేరుగా రూ2వేలు ఎక్కువ నిధులు తీసుకోకూడదని చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ కాలంలో కార్పొరేట్ కంపెనీలు ఎస్బిఐ బ్యాంకుల వద్ద సుమారు 8వేల 5 వందల కోట్ల రూపాయల బాండ్లు కొనుగోలు చేస్తే అందులో 6వేల 5 వందల బాండ్లు కోట్ల పైగా బిజెపికి ఇచ్చాయన్నారు. దీని ద్వారా పెద్ద ఎత్తున దేశంలో అవినీతి క్విడ్ ప్రోకో రూపంలో జరిగే దానికి అవకాశం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడుతూ ఎన్నికల బాండ్లను రద్దు చేయాలని ప్రకటించిందని తెలిపారు. వెంటనే మార్చి 6 లోపు ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టమని సుప్రీంకోర్టు కోరగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేము జూన్ 30 లోపు తెలియపరచలేదని చెప్పడం కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపికి అనుకూలంగా వ్యవహరించగలరని ఈ సందర్భంగా మాబు ప్రభుత్వాన్ని విమర్శించాడు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కరిచేటి హనుమంతరావు, ఎం.సుబ్రహ్మణ్యం, కె.రామ, కృష్ణారెడ్డి, ఈ.సుబ్బారావు, టి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మహిళల హాకీ జట్టు మేనేజర్‌గా రవికుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనం పాడు ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో పిఈటిగా పనిచేస్తున్న తిరుమలశెట్టి రవికుమార్ (హాకీ రవి) ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ మహిళల హాకీ జట్టు మేనేజర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 13వ తేదీ నుండి 23వ తేదీ వరకు మహారాష్ట్రలోని పూనేలో నిర్వహించే 14వ హాకీ ఇండియా సీనియర్ మహిళల జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు రవికుమార్ మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎల్. నరసింహారావు, హాకీ ప్రకాశం కార్యదర్శి ఏ. సుందరామిరెడ్డి, మైనంపాడు హాకీ క్లబ్ అధ్యక్షుడు గొడుగు. కాలేషా, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, ప్రకాశం ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి కె.వనజ, ఉప్పుటూరు మారుతి, తదితరులు రవికుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## సిద్ధం సభకు పోటెత్తిన కార్యకర్తలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో జరిగిన సిద్ధం సభ సూపర్ హిట్ అయ్యిందని బల్లికురవ మండల వైసిపి ఇన్చార్జి పానెం బ్రహ్మ రెడ్డి అన్నారు. సోమవారం సిద్ధం సక్సెస్ పై మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు ఊహించని దానికంటే ఎక్కువ మంది కార్యకర్తలు, అభిమానులు సిద్ధం సభకు తరలివచ్చారు. సిద్ధం సభకు సుమారు పదిలక్షల మంది జనం వచ్చినట్లు ఆయన తెలిపారు.మరోవైపు ఎండను సైతం లెక్కచేయక తరలివచ్చిన కార్యకర్తలను చూసి జగన్ సైతం కొత్త ఉత్సాహంతో కనిపించారన్నారు. ఈ సమావేశంలో శంకర్ రెడ్డి, యస్‌కే శ్రీను వలి, మద్దినేని అశోక్, బడుగు సురేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాం తమైన వాతావరణంలో ఎన్నికల నిర్వ హణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇస్తు న్నామని డి.ఎస్.పి.టి. మురళి కృష్ణ అన్నారు. సోమవారం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రేపల్లె సబ్ డివిజన్ డిఎస్పీ టి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో రేపల్లె టౌన్ సిఐ నజీర్ బేగ్ రూరల్ సీఐ మల్లిఖార్జునరావు రూరల్ సబ్ ఇన్స్పెక్ట ర్లు సుమా రు 60 మంది సివిల్ పోలీసులు బి ఎస్ ఎఫ్ సిబ్బంది తో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించారు. ఈ సందర్భ ంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపా తాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకో వాలని తెలియజేశారు.

## జనసేన మహిళపై దాడి హేయమైన చర్య



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: జనసేన పార్టీ నాయ కురాలు రాయ పాటి అరుణపై వైసిపి గుండాలు దాడి చేయటం అత్యంత హేయమైన చర్య అని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పేర్కొన్నారు. ఇటువంటి అనైతిక చర్యలను పూర్తిగా ఖండిస్తున్నట్టు తెలియజే శారు.సోమవారం వేమురు లో ఆమె విలే కరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేయడమనేది ప్రజాస్వా మ్యంలో ప్రతిపక్ష పార్టీల పాత్ర అన్నారు.ఆ కోణంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనసేన వీర మహిళ రాయపాటి అరుణ విమర్శించటం ఓర్చుకోలేక వైసిపి గుండాలు దాడులకు దిగుతున్నారని అనురాధ విమర్శిం చారు.ఇటువంటి అనైతిక చర్యలను ప్రజాస్వా మ్యవా దులు వ్యతిరేకిం చాలని అధికార వైసీపీకి రాబో యే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపుని చ్చారు.ఆమె వెంట పార్టీ నాయకులు సోమరౌ తు బ్రహ్మం, చావలి ఎంపిటిసి గాజుల నగేష్, జిల్లా పార్టీ కార్యదర్శి చేబ్రోలు బోడి య్య,సర్పంచ్ ఆమిరిశెట్టి శ్రీరామమూర్తి, శివరామ కృష్ణ, మూల్పూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధి రోహించాలని కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి జాలాది శోభన్ తెలియజేశారు.సోమవారం వేమూ రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్లోరీ ఆర్ఫన్ హోమ్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్,పాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ రోజ్ లాండ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శోభన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్య ద్వారా పేదరికం జయించవచ్చని,అందుకు అనుగుణం గా శ్రద్ధతో చదువుకుని ఉన్నత విద్యావంతులు కావాల న్నారు.సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేద విద్యార్థుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావా లని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యా డ్లు, కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన ఎంపీ మోపిదేవి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండ లంలోని ఆముదాల పల్లి పంచాయ తీలో 29 కోట్లతో సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలియ జేశారు. సోమవారం నిజాంపట్నంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ మోపిదేవి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆముదాలపల్లి పంచాయి తీలో 45 లక్షల వ్యయంతో నూతన సచివాలయ భవనాన్ని రూ 18 లక్షలతో జగనన్న ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడుతూ మహిళల మీద వారి అభ్యున్నత కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి ఒక భరోసా ఇచ్చారని ఆయన చెప్పారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఏ పథకం పెట్టిన మహిళల తల్లుల ఖాతాలో జమ అవుతున్నాయన్నారు. ఈనెల 10వ తేదీన సిద్ధం సభ కార్యక్రమం చూసిన తర్వాత తెలుగుదేశం నాయకులు దుప్పటి ముసుగు వేసుకోవాలన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు అరకొర పథకాలు పెట్టిన కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందేనని ఇప్పుడు అలాంటి సమస్యలు లేవని సచివాలయ ల, వాలంటరీల ద్వారా లబ్ధిదారులకు చేరువవుతున్నాయని ప్రజలు గమనించి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసుకున్నామన్నారు. అంతకుముందు నిజాంపట్నం, తోట్ల బారు, మిరియాల వారి పాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లకు ఎంపీ ప్రారంభోత్సవం చేశారు. మరియు యాదవ పాలెం లోని సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం ముస్లింలకు మసీదు కొరకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, మాజీ జెడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, సొసైటీ అధ్యక్షుడు మరక శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు(చంటి), కూచిపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ బసవ పున్నారావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, అమ్ముదాలపల్లి, ముత్తుపల్లి, బావజీ పాలెం, దిండి, సర్పంచులు, గ్రామాల లోని నాయకులు, ప్రజలు, అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖిలకు శిక్షణ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మార్టూరు మండల సమైక్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయంపై 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ సంఘ నిర్వాహక ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ మాట్లాడుతూ రైతులు పాటిస్తున్న రసాయన వ్యవసాయ పద్ధతుల వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, వ్యవసాయ పెట్టుబడులు పెరిగి ఆదాయం తగ్గుచున్నదని, అనేక జీవరాశులు నశించి పోవుచున్నాయని అన్నారు. రసాయన పురుగు మందులు వాడి పండించిన పంటలు తినుట ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలకు మనుష్యులు గురి అవుతున్నారని తెలిపారు. వీటిని అరికట్టుటకు ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎఫ్‌పిఓ-ఏపిఎం చిన్నయ్య మాట్లాడుతూ మండలానికి ముగ్గురు చొప్పున కృషి సఖిలను ఎంపిక చేసి, 5 రోజులపాటు రైతు సాధికార సంస్థ సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్లాస్ రూం శిక్షణ ఇవ్వడం జరిగిందని, మిగిలిన నాలుగు రోజులు పాటు ప్రకృతి వ్యవసాయం జరుగుచున్న గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ విధానాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్ ప్రాజెక్ట్ అడిషనల్ డిపిఎం మోహన్, ఏపిఎం రాజారత్నం, ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న, మాస్టర్ ట్రైనర్స్ వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, అప్పారావు, భారతి, ప్రకాష్ కుమార్, 13 మండలాలకు చెందిన 39 మంది కృషి సఖిలు, క్లస్టర్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవితకు గ్యారెంటీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం సుగ్గునలంక, ఈపూరు లంక గ్రామం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ -2024 ఎన్నికల ప్రచార ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీ కృష్ణ మరియు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ కొల్లూరుఎంపీపీ కనగాల. మధు సుధన్ ప్రసాద్ వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయకుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయకత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన 2024-ఎన్నికల ప్రచార కార్యక్రమం ఈరోజు కొల్లూరు మండలం సుగ్గునలంక, ఈపూరు లంక గ్రామలలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని, బాబు సూపర్ 6 కరపత్రం అందచేసి ప్రజలకు వివరించి,వారికి అవగాహన కల్పించారు.బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంను ఉమ్మడి తెలుగుదేశం-జనసేన పార్టీలు హామీగా ఇస్తున్న బాబు సూపర్ - 6 పథకాలను ప్రజలకు వివరించి బాండ్లు అందించారు. అలాగే బీసీల డిక్లరేషన్ లో బీసీ లకు అందజేయు పథకాలు ని వివరించారు. అదేవిధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలో ప్రజలకు చైతన్యం కలిగించే విధానంలో మనమందరం భాగస్వాములు కావాలి. రాబోయే రోజుల్లో ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ అభ్యర్థి గా పోటీచేయుచున్న నక్కా ఆనందబాబుకి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ను వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర రామ్మోహన్ బాబు గుమ్మడి సాంబశివరావు వేములపల్లి మోహన్ కృష్ణ సిరి శెట్టి రాఘవరావు కోగంటి శివ వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటి పర్యటనలో బిఎన్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ళపల్లి గ్రామంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా ఇంటి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తు కార్యక్ర మంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, సుధాకర్, హరిబాబు, పోకూరి శ్రీనివాసరావు, దేవబత్తిన ప్రసాద్, పాటి బండ్ల అజయ్ బాబు, మండల టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సజ్జల దృష్టికి గ్రానైట్ సమస్యలు



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రానైట్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైకాపా సమన్వయకర్త ఎడం బాలాజీ, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్తిపాటి సురేష్, పోత్తూరి శివ రాష్ట్ర ప్రభుత్వ సల హాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డితో సోమ వారం భేటి అయ్యారు. ఈ సంద ర్భంగా అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేసి, కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. స్పం దించిన ఆయన మీ సమస్యలు పరిష్క రించేం దుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# ఇంగ్లీష్ పదాలపై విద్యార్థులకు ప్రతిభాపోటీలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఇంగ్లీష్ పదాలను రాయడం ఉచ్చరణకు మండలస్థాయిలో ప్రతిభాపోటీలను సోమవారం మండలంలోని చెన్నపు నాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో నవోదయ హ్యూమాన్ రైట్స్ ప్రతినిధి, విద్యారత్న డాక్టర్ షేక్ గౌస్ బాషా, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 13పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ప్రథమస్థానంలో తిమ్మరాజుపల్లె ప్రాథమిక పాఠశాల, రెండవస్థానంలో చెన్నపునాయుని పల్లె ప్రాథమికోన్నత పాఠశాల, మూడవ స్థానంలో గుంతచెన్నంపల్లె ప్రాథమికోన్నత పాఠశాల, కన్సోలేషన్ బహుమతిగా సి.నాగులవరం జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 2000 రూపాయలు హ్యూమన్ రైట్స్ సమన్వయకర్త డాక్టర్ షేక్ గౌస్ బాషా,రెండవబహుమతి 1500 రూపాయలు వై.నాగ రాజు, మూడవ బహుమతి 1000 రూపాయలు ఉపాధ్యాయురాలు లక్ష్మీ, కన్సోలేషన్ బహుమతిని పియంసి చైర్మన్ రజాక్ సమకూర్చగా బహుమతులను మండల విద్యాశాఖ అధికారి జె.ప్రసాదరావు విద్యార్థుల కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ విద్యార్థులలో ప్రతిభాపోటీలు నిర్వహించడం అభినందనీయమని సమాజం విద్యతోనే అభివృద్ధి చెందుతున్నదని విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరు చేయూ తనివ్వాలని తెలిపి ఉత్తమప్రతిభ కనబరచిన విద్యా ర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, డాక్టర్ గౌస్ బాషా, యెనుమల నాగరాజు, రజాక్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సహకరించుకుందాం... కందుకూరులో జెండా ఎగరేద్దాం

- జనసేన నేతలతో టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు
- కందుకూరు నియోజకవర్గంలో జనసేన ప్రచారరథాల చక్కర్లు





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన పార్టీ అధినేతల ఆదేశాలతో, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుంటూ ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొట్టే వారి లక్ష్యం - కొణిదల వారి విజయం పేరుతో శ్రీకాళహస్తికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కొట్టే ఉదయభాస్కర్ సారథ్యంలో ఏర్పాటు చేసిన జనసేన ప్రచార రథాల విజయ యాత్ర సోమవారం కందుకూరు నియోజకవర్గానికి చేరుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకటనారాయణ, వెంకట్రావు, సాయి తదితర నేతలు ఇరు పార్టీల జెండాలు ఊపి యాత్రను ప్రారంభించారు. అనంతరం 25కి పైగా వాహనాలు కందుకూరు పట్టణంతోపాటు అన్ని మండలాలలో ర్యాలీగా తిరిగాయి. అంతకుముందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను దోచుకు తింటున్న ఒక నియంతను ఇంటికి సాగనంపేందుకు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు ఉమ్మడి వేదిక పైకి రావడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈసారి ప్రజలంతా ఒకే తాటి పైకి వచ్చి వైసీపీని ఘోరంగా



ఓడించబోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇరు పార్టీ నేతలు పరస్పరం సహకారం అందించుకోవాలని, అలాగే ఓట్ల బదలాయింపు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జనసేన నేతలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా జగన్మోహన్ రెడ్డి ని గద్దెదింపటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరావు గెలుపుకు కష్టపడతామని, ఆ విజయంలో భాగస్వాములు అవుతామని అన్నారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు గారితో పాటు ఇరు పార్టీల నాయకులు కందుకూరు పట్టణంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్నారు. మధ్యలో ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న బిజెపి కార్యాలయానికి వెళ్లిన ఇంటూరి నాగేశ్వరరావు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు ఇతర నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకొని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, చుండూరి శ్రీను జనసేన నాయకులు గోకరాజు మదన్, గోకరాజు సాయి, ఆవుల రవి, పి.వంశీ, ఆకురాతి శ్రీనివాసులు, ఇంకా ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ సీపీ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి

– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండలంలోని దేవరపాలెంలో సచి వాలయ కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మిం చిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, పాలకేంద్రం నూతన భవనాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ





హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ పరిపాలన వ్యవస్థను తీసుకొచ్చి 1.30 లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించారన్నారు. వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు అందాలని నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమ చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటి పక్కా భవనాలను నిర్మించి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. నేడు ఏ పని కావాలన్నా ప్రజలు తమ గ్రామంలోనే చేయించుకోవచ్చుని, ఒకప్పుడు రైతు విత్తనాల కోసం, ఎరువుల కోసం కిలోమీటర్ల కొద్దీ పోవాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలు గమనించి జగనన్నకే మళ్లీ పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని కోరారు. జగనన్న ఇళ్ల పట్టాలకు సంబందించి రిజిస్ట్రేషన్ల పత్రాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపిపి యద్దన పూడి శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవేంద్ర, చిన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి, బూచేపల్లి నాగిరెడ్డి, కె.భాస్కర్ రెడ్డి, దాసరి లక్ష్మీనారాయణ, సచి వాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెదేపా మినీ మేనిఫెస్టో పై విస్తృత ప్రచారం

అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై అద్దంకి పట్టణంలోని 4,12,19 వార్డులలో సోమవారం విస్తృత ప్రచారం చేపట్టారు. నాలుగో వార్డ్ లో కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో,12 అవార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.



కార్యక్రమంలో మాగులూరి గోపాలకృష్ణ కాకుమాను అంజలీదేవి ధూళిపాళ్ళ వెంకటరత్నం, ఇటికాల మల్లేశ్వరరావు, శివకుమారి, స్వప్న, జాన్ సైదా మాగులూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. 19వ వార్డులో వార్డ్ ఇంచార్జ్ షేక్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల గురించి వార్డులో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని మినీ మేనిఫెస్టో లోని పథకాలతో మహిళలకు, యువతకు మెరుగైన లబ్ధి చేకూరుతుంది వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ఆరంభ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రంజాన్ మాస ఆరంభ శుభాకాంక్షలు తెలిపారు. సమస్త మానవాళి సంక్షేమమే రంజాన్ పవిత్ర దీక్షల పరమావధి కావాలని, నెలరోజుల పాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య పవిత్ర మాసాన్ని పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదని మనిషిలోని చెడు భావాలని, ఆ ధర్మాన్ని, ద్వేషాన్ని, రూపుమాపే గొప్ప పండుగ అని అన్నారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధార్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాబోయే ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికే పెద్దపీట

కందుకూరు, మేజర్‌న్యూస్: శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 13వ వార్డు చుట్టుగుంట రోడ్డులోగల పోలేరమ్మ ఆలయం వద్ద నుంచి ఈరోజు జరిగిన ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య,



మహిళలు పాల్గొన్నారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని సౌజన్య స్థానిక మహిళలకు వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, చదువుకునే పిల్లలందరికీ నెలకు 15 వేల రూపాయలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. ఈ ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్న మహిళలందరూ, తోటివారికి నచ్చజెప్పి వారందరి చేత తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా కృషి చేయాలని సూచించారు. వార్డులోని మహిళలు, చిన్న పెద్ద అందరూ సౌజన్య గారు చెబుతున్న విషయాలను శ్రద్ధగా ఆలకిస్తూ, ఈసారి తమ ఓటు సైకిల్ గుర్తుకేనంటూ స్పష్టం చేశారు. కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు గారికి తమంతా ఓట్లు వేయడమే కాకుండా పదిమందికి చెప్పి ఓట్లు వేయిస్తామని సౌజన్యకు తెలియజేశారు. అంతకుముందు పోలేరమ్మ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు ఇంటూరి నాగేశ్వరరావు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా, స్థానికులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె చేత కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు యల్లంటి మాల్యాద్రి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చు లక్ష్మిరాజ్యం, మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళలు పట్టణ మహిళా కమిటీ నాయకులు యనమల కనకరాజు, భూసి రాజు, జి. మాల్యాద్రి, జక్కుల రవీంద్ర, పెద్ద కత్తుల వరప్రసాద్, నాయుడు మాల్యాద్రి, గుడి కోటయ్య, కోదండరామయ్య, పాశం రాంబాబు, పాశం సురేష్, నీలిశెట్టి రమణయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు...

# ఉగ్ర నరసింహారెడ్డికి ఘనసన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: హైదరాబాదులో జరిగిన తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని తిరగలదిన్నె టిడిపి నేతలు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. టిడిపి నేతలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తిరలదిన్నె



టిడిపి నాయకులు ప్రముఖ బిల్డర్ మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అరెకొండ హరిప్రసాద్, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, ఎంపీటీసీ సభ్యులు బొట్ల నాగార్జున, మేకల బాల గంగయ్య, బొట్ల చిన్నబ్బయ పాల్గొన్నారు.





# సిఎం జగన్‌పై కేసు పెట్టాలి

**'సిద్ధం' సభలో మృతి చెందిన కార్మికునికి కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దామచర్ల, షేక్ రియాజ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సిద్ధం మంచిదేగా సభలో చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకోవాలి, కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఒంగోలు నగరంలో రిమ్స్ హాస్పిటల్ వద్ద మృతుని కుటుంబ సభ్యులను దామచర్ల, రియాజ్‌లు పరామర్శించారు. ఒంగోలు నగరానికి చెందిన మురళి ఆదివారం మేదరమిట్ల వద్ద జరిగిన సిద్ధం సభకు వెళ్లి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వారి దృష్టికి తీసుకెళ్లారు. వారి కుటుంబ నేపథ్యాన్ని వివరిస్తూ బోరున విలపించారు.

అనంతరం మీడియాతో దామచర్ల మాట్లాడుతూ సిద్ధం సభ పెట్టి సైకో జగన్ ప్రజల ప్రాణాలకు కారకులౌతున్నారు. సిద్ధం సభ ఎవ్వరికి ఉపయోగ పడిందో చెప్పాలని ప్రశ్నించారు. లక్షల మందిని తరలించే సభకు కనీస ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఈ ఘటన జరిగిందన్నారు. కార్మికుని మృతికి కారుకులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మృతి చెందిన కార్మికుని కుటుంబానికి కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. మృతి భార్యకు ఉద్యోగం, ఇంటి స్థలం, ఇద్దరికి పిల్లలకు ఉచిత చదువు, అన్నీ విధాలుగా ఆ కుటుంబాన్నికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బీఎన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, వైపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

## నా కుటుంబానికి రక్షణ కల్పించండి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మా ఇంటిలో దొంగతనం జరిగితే పెట్టిన కేసును వైసీపీ నేత కేసు వెనక్కి తీసుకోవాలని బెదిరింపులకు దిగుతున్నారని కనిగిరి మండలం ఉస్తుంవారిపల్లి గ్రామస్తురాలు పాలగిరి విజయ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనన్ను నాకు ప్రాణ హాని ఉందని, నాకు రక్షణ కల్పించాల్సిందిగా సోమవారం మీడియా సమా వేశం పెట్టిన జిల్లా పోలీసును కోరింది.

మా నివాసంలో గత సంవ త్సరం డిసెంబర్ 12వ తేదీన దొంగతనం జరిగింది. కేసు పెట్టాను. అప్పటి నుండి దర్యాప్తు జరుగుతోంది. మా ఇంటిలో దిగిన గాజులపల్లి వెంకటరామిరెడ్డి అనే వ్యక్తి దొంగతనం కేసును వెనక్కి తీసుకోవాలని బెదింపులకు దిగుతున్నారని ఆరోపించారు.

ఆయన నుండి నా ప్రాణ హాని ఉందని, నాకు పోలీసులు రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ 'సిద్ధం' సభ ఫ్లాప్ షో

**మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలి**

**టీడీపీ నూతన ఇంఛార్జి గోరంట్ల రవికుమార్‌కు అభినందనలు**

**దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్**



దర్శి, మేజర్‌న్యూస్: వైసీపీ ఆదివారం మేదరమెట్లలో నిర్వహించిన 'సిద్ధం' సభ ఫ్లాప్ షో గా మారిందని దర్శి జన సేన నాయకులు గరికపాటి వెంకట్ విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ఏం చేశారో ప్రజలకు చెప్పకుండా ప్రతిపక్ష పార్టీలను విమర్శించే0 దుకే సభను పెట్టినట్లుగా ఉందని ఆరోపిం చారు. సభకు హాజరై ఇంటికి వెళుతున్న సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన ఒంగోలు బలరాం కాలనీకి చెందిన మురళీ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మరో సంఘటనలో బస్సులో నుంచి జారిపడి మృతి చెందిన పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన గేదెల బాలదుర్గ కుటుంబానికి కూడా ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**సభను విజయవంతం చేయాలి** : ఈనెల 17న టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో జరగనున్న సభను విజయవంతం చేయాలని కోరారు. దర్శి టీడీపీ నూతన ఇంఛార్జిగా నియమితులైన గోరంట్ల రవి కుమార్ కు అభినందనలు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి: రాజశేఖర్

**కలెక్టరేట్ వద్ద పిడిఎస్‌యు ఆందోళన**




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 1650 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రకాశం జిల్లా విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నాడు ఒంగోలు కలెక్టరేట్ ముందు విద్యార్థులు ధర్నా చేశారు. ఈ ధర్నాని ఉద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తానని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం విద్యారంగాన్ని బ్రష్టు పట్టించారన్నారు. విద్యా దీవెన వసతి దీవెనలకు సవాలక్ష ఆంక్షలు పెట్టడం వలన ఎక్కువ మంది విద్యార్థులు ఆ పథకాలకు దూరమవుతు న్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1650కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు పెండింగ్లో ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయటంలో కాలయాపన చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 77 ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థలలో పీజీ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ పథకాన్ని నిలిపివేశారు అన్నారు. ఫలితంగా వేలాది మంది విద్యార్థులు పేజీ విద్యని మధ్యలో ఆపేసారన్నారు. ఇక ప్రకాశం జిల్లాకు తలమానికంగా ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, త్రిబుల్ ఐటీ లకు సొంత బిల్డింగ్‌లు ఏర్పాటు చేయకుండా, అక్కడ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించకుండా, నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఒకపక్క విద్యారంగ ఇన్ని సమస్యలతోటి సతమతం అవుతూ ఉంటే, మరొకవైపు ప్రభుత్వం సిద్ధం సభలతో వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఒంగోలు నగర అధ్యక్షులు వి.కోటి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి.వీరాస్వామి, నాయకులు కె.శివబాలాజీ, చరణ్, వెంకటేష్, చంద్ర పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు బాలినేని కుటుంబం తోపుడు బండ్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: చిరు వ్యాపారులకు బాలినేని కుటుంబ సభ్యులు తోపుడు బండ్లను పంపిణీచేశారు. చిరు వ్యాపారులు చాలామంది మేము తోపుడుబండ్లను అద్దెకు తీసుకొని వ్యాపారం చేస్తున్నామని మేము ప్రతి రోజు తోపుడుబండ్లకు అద్దె కట్టడం మాకు భారం అవుతుందని తెలియజేశారు. వారి మాటలు విన్న వాసన్న మీకు తోపుడు బండ్లు ఇప్పిస్తానని తెలియజేశారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను బాలినేని శచీదేవి, ప్రణీత్ బాబు, కావ్యలకు పంపిణీ చేశారు.

# ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడమే బిజేపి లక్ష్యం

**చట్టసభలలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుంది**

**వచ్చే ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం**

**జిల్లా జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీల నేతృత్వంలోని ఇండియా కూటమి విజయంతోనే దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం వెల్లి విరుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. ప్రకాశం జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో గత పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రం కరువయ్యాయి అన్నారు. బిజెపికి తెలిసింది బెదిరించడం, బ్లాక్మెయిల్ చేయడమేనని అన్నారు. ఏ రాజకీయ పార్టీ స్వేచ్ఛగా తమ భావ ప్రకటన చేసేందుకు వీలు లేకుండా ఆంక్షలు విధిస్తుందన్నారు. ఇండియా కూటమిలో చేరే అన్ని రాజకీయ పార్టీలను బెదిరిస్తుందన్నారు. వీలైతే ఎన్డీఏ కుటుంబంలో ఉండేలా, నేను పక్షంలో స్వతంత్రంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేలా అన్ని రాజకీయ పార్టీలను శాసిస్తుందన్నారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలులోకి తెస్తుందన్నారు. దేశ సంపదనంతా ఇద్దరు గుజరాతీలు అమ్ముతుంటే, మరో ఇద్దరు గుజరాతిలు కొనుగోలు చేస్తున్నారన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కట్టు బానిసనుగా మార్చినందుకు బిజెపికి ఓటు వేయాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చినందుకు యువత బిజెపికి ఓటు వేయాలా అని ప్రశ్నించారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత పనిచేసిన 14 మంది ప్రధాని మంత్రులు రూ. 55 లక్షల కోట్లు అప్పుచేసి అతిపెద్ద భారీ పరిశ్రమలు, ఐఐటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటుచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారు అన్నారు. అయితే ప్రధాని మోదీ పది సంవత్సరాల కాలంలో రూ.102 లక్షల కోట్లు అప్పులు చేసి చెప్పుకోదగ్గ ఒక పరిశ్రమ తేలేదన్నారు. ఈపాటికి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేయడం, అమ్మి వేయటం చేశారన్నారు. ఎల్ఐసి ని, రైల్వేను, పోర్టులను, విమానాశ్రయాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పగించారన్నారు.రాష్ట్రంలో వైసీపీ కూడా మోడీ బాటలోనే పాలన సాగిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో వీరికి బుద్ధి చెప్పి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా నలుమూలల నుండి వచ్చిన సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ముస్లింల ఉపవాసాలు ప్రారంభం : షరీఫ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ముస్లింస్ పవిత్రమైన పండగ రంజాన్ పండుగ ఈనెల 12వ తేదీ నుంచి రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అయినట్టు డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ సోమవారం సాయంత్రం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈనెల 12వ తేదీ నుంచి ఉపవాసాలు ప్రారంభం అవుతున్నట్టు ఆయన తెలిపారు ఈ ఉపవాసాలు 30 రోజులు వరకు నియమ నిబంధనతో పాటిస్తూ ఐదు పూటలు ప్రార్థన చేసు కుంటూ ఈ ఉపవాసాలు నిర్వహిస్తారని ఆయన తెలిపా రు. సచివాలయ పరిధిలో ముస్లిమ్స్ సిబ్బంది తమ పరిది లో ఉన్న ప్రార్థన సమయాల్లో అందుబాటులో ఉన్న మసీదుల వద్ద ప్రార్థనలు జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## ట్రాక్టర్-మోటార్ బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు సమీపంలోని పెట్రోల్ బంకు 16 నెంబర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో ఎన్.సాయి తేజ 23 అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బల్లికురవ మండలం కె.రాజుపాలెంకు చెందిన సాయి తేజ బెంగళూరుకు సాఫ్ట్ వేర్ శిక్షణపై వెళుతుండగా రాంగ్ రూట్లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుని శవపరీక్ష కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ బాజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం



మార్టూరు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బాపట్ల పార్లమెంట్ మాజీ ఎంపి, కేంద్ర మంత్రి జేడి శీలం పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావలసిన అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షుడుగా మార్టూరుకు చెందిన షేక్ మౌలాలిని నియమించారు. మార్టూరు మండల ప్రదాన కార్యదర్శిగా జొన్నతాళి గ్రామానికి చెందిన అంజి రెడ్డిని నియమించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం ఇన్చార్జి తోట శివ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరం ప్రభాకర్ బాపట్లజిల్లా ముస్లింమైనారిటీ అద్యక్షులు పఠాన్ రాజేష్, బాపట్ల జిల్లా ప్రదాన కార్యదర్శి జంధ్రాజుపల్లి అంబేద్కర్, పర్చూరు నియోజకవర్గ కార్యదర్శి పోతిన సంపత్ కుమార్ , మరియు మండల నాయకులు షేక్ సనాఉల్ల బాషా, అబ్దుల్ గని, ముక్తుం బాషా, పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటర్ల మిషన్ ద్వారా ఓటర్లకు అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ఓటర్లు దారులు తమ ఓటును స్వేచ్ఛగా వేసుకోవాలని మండల తాసిల్దార్ కేఎస్ చక్రవర్తి పేర్కొన్నారు. సోమవారం వావిలేటిపాడు, చింతలపాలెం, దావగూడూరు, కే.బిట్రగుంట, నందనవనం, జరుగుమల్లి గ్రామాలలో ఓటర్ల దాలకు ఎలక్ట్రానిక్ ఓటర్ల మిషన్ ద్వారా ఓటు వేసే విధానం గురించి ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా అవగాహన కల్పించారు. వీరితోపాటు ఆర్ఐ రమణయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన షటిల్ బ్యాట్మెంట్ టోర్నమెంట్





వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా బిబి హెచ్ షటిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వేటపాలెం వారి ఆధ్వర్యంలో ఈ నెల 9నుండి 10వ తేదీ వరకు బాపట్ల జిల్లా, ప్రకాశం జిల్లాల పరిధిలో షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆరు బహుమతులను ఏర్పాటు చేయడం జరిగింది. బొడ్డు హేమచంద్రరావు మొదటి బహుమతి రూ.10,116లు కంచర్ల సుబ్బనాగయ్య రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో రెండవ బహుమతి రూ.8,116లు బొచ్చు మణిదీప్ యుఎస్ఏ డైరెక్టర్, టీ ల్యాబ్స్ ఫార్మా లిమిటెడ్ మూడవ బహుమతి రూ.6,116లు మానం బ్రహ్మ రెడ్డి, స్కూల్ టీచర్ నాల్గవ బహుమతి రూ.4,116లు మీసాల శ్రీనివాసరావు, ఐదవ బహుమతి రూ.2,116లు శరత్, రాజేష్, వెంకట్రావ్ బిబిహెచ్ పదవ తరగతి 93 బ్యాచ్ ఆరో బహుమతి 1,516 రూపాయలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి బహుమతి రెహమాన్ అండ్ రమేష్ పొదిలి, రెండవ బహుమతి సందీప్ అండ్ ఖాదర్ మస్తాన్ ఒంగోలు, మూడో బహుమతి పృథ్వీరాజ్ అండ్ ప్రకాష్ రాజ్ బిబిహెచ్ హెూమ్ టీం నాలుగో బహుమతి కిరణ్ అండ్ సందీప్ చీరాల ఐదవ బహుమతి కృష్ణారెడ్డి అండ్ రాజు బిబి హెచ్ హెూమ్ టీం అరవ బహుమతి రహీమ్ అండ్ అంకలు చీరాల గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ ఎస్.రాజు మాట్లాడుతూ బిబిహెచ్ షటిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు బుద్ధి మోహన్ రావు క్రీడాకారులకు భోజనం ఏర్పాట్లు చేయగా, విఆర్ఓ మునీర్ వాటర్, మునగపాటి రమేష్ టీ స్నాక్స్, మనోజ్ ఫ్రూట్స్, షటిల్ కాక్స్ విశ్రాంత డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జెడ్వి నిరంజన్, క్రీడాకారులకు కాయల శివ, షీల్డ్స్ ఇన్ఫాయిడ్ లెర్నింగ్ సెంటర్ చీరాల మెడల్స్ కావ్య, ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ రంజిత్ వీరందరూ కూడా సహాయ సహకారాలను మాకు అందించి మేము నిర్వహించిన టోర్నమెంట్ కి సహకరించి మమ్మల్ని ముందుకు మా అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నాము. ఈ టోర్నమెంట్ని విజయవంతంగా జయప్రదం చేయడం జరిగింది. వీళ్ళందరికీ కూడా మా బిబిహెచ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఇదే విధంగా మా అసోసియేషన్ సభ్యులందరూ కూడా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి చేయూత మాకు అందించి మమ్మల్ని ముందుకు నడిపించినందుకు వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నామని అన్నారు.

## భవిత కేంద్రంను సందర్శించిన రాష్ట్ర సహిత వైద్య పరిశీలికులు రమేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన జరుగుమల్లిలో ఉన్న భవిత కేంద్రంను రాష్ట్ర సహిత వైద్య పరిశీలికులు రమేష్ సోమవారం సంతోషించారు. అంతేకాక జరుగుమల్లి జడ్పీ హైస్కూల్లో నందు ప్రత్యేక వైద్య కేంద్రం కూడా సందర్శించారు. జరుగుమల్లి మండలంలో సహిత వైద్య అభివృద్ధి కొరకు తగు సూచనలు తెలియపరిచారు. భవిత సెంటర్ జడ్పీ హైస్కూలు నందు ప్రత్యేక సంబంధించి రికార్డులను పరిశీలించి తగు సలహాలు సూచనలు తెలియపరచినట్టు ప్రత్యేక ఉపాధ్యాయులు బి.నరసింగరావు, ఎంఈజీ సంజీవరావు, ఎస్.నరసయ్య తెలిపారు. ఈ భవిత కేంద్రమును అభివృద్ధి కోసం ముందు అడుగులో ఉండాలని పాఠశాలలో ఇంకా సంఖ్య పెంచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని వాళ్ళకి కావాల్సిన మౌలిక సదుపాయాలు కూడా వివరాలు అడిగి తెలుసుకున్నట్టు కోఆర్డినేటర్ సంజీవరావు తెలిపారు. డిసెంబర్ మూడో తేదీన జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం తప్పనిసరిగా జరపాలని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థులకు ఆటపాటలతో విద్య అందిస్తూ ముందడుగు కోఆర్డినేటర్ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## యాతం సౌజన్య చేస్తున్న కృషి అభినందనీయం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ నాన్ రెసిడెన్షియల్ ట్రస్ట్ తాడేపల్లి వారి సహకారంతో ట్రస్ట్ అధ్యక్షులు మేడపాటి వెంకట్ వారి తండ్రి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం బాపట్ల జిల్లా బాపట్ల మండలం వెదుళ్ళపల్లి వృక్ష నగర్ వద్దగల ఎంపీపీఎస్ పాఠశాలకు లక్ష రూపాయలు విలువ గల 2 టేబుల్స్,15 కుర్చీలు,43 అంగుళాల ఎల్ జి ఎల్ఈడి టీవీ,గ్రీన్ బోర్డు లు రెండు,4 ఫ్యాన్లు,2 ఐరన్ ర్యాక్స్, బీరువాలను బహుకరించారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్య డీఈఓ ను ఎంపీపీని ఎంఈఓ ను పాఠశాల హెచ్ఎం యాతం సౌజన్య ఘనంగా సత్కరించారు. దాత ఇచ్చిన వస్తువులను డిఇఓ కె. నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అవసరమన్నారు. విధులను అంకితభావంతో నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య కృషి గొప్పదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ మంచి క్రమ శిక్షణ గల విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న సౌజన్య పనితీరును ఆయన మెచ్చుకున్నారు.

## పాస్టర్ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పాస్టర్స్, సువార్తికుల అసోసియేష గున్ కమీటిలోని సభ్యుడు సుండిపెంట గ్రామంలోని సోమవారం ప్రేమామయుడు ప్రార్థన మందిరం సంఘకాపరి పాస్టర్ కోలా చిన్న యోహాను సతీమణి కోలా ప్రమీల సుమతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సువార్తికులు బ్రదర్ చాట్ల.గంగయ్య, కమిటీ పెద్దలు గౌరవ అధ్యక్షులు పాస్టర్ పూర్ణకంటి జేమ్స్, సెక్రటరీ పాస్టర్ సింగా ఏసన్న, ట్రెజరర్ పాస్టర్ యలకపాటి ప్రేమన్న, గౌరవ సలహాదారుడు బ్రదర్ సింగా రాజేష్ సుండిపెంట గ్రామంలోని పాస్టర్ కోలా చిన్న యోహాను కుటుంబమును దర్శించి వారిని ఆదరించి, ధైర్యపరచి రూ.5వేలు రూపాయలు ఆర్థిక సహాయంను అందించి కుటుంబ, సంఘ క్షేమాభివృద్ధి కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పాస్టర్ దొండపాటి బాబు రావు, పాస్టర్లు పాల్గొనడం జరిగినది.

## ఎస్‌బీఐ వద్ద సీపీఎం నిరసన



దర్శి, మేజర్‌న్యూస్: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్లు వివరాలు వెల్లడించాలని దర్శి స్టేట్ బ్యాంకు వద్ద నిరసన తెలిపి మేనేజర్‌కి వినతి పత్రంను అందచేశారు. నిరసన కార్యక్రమంలో సిపియం దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు, ఈమని నాగేశ్వరరావు, గర్నిపూడి జాన్ సామ్యేల్, జి.బాల గురవయ్య, అలూరి ఇస్మాయిల్, సందు వెంకటేశ్వరరావు, బాలమ్మ పాల్గొన్నారు.

## గంగమ్మకి రవికుమార్ ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతిలో జిల్లాలో ప్రసిద్ధి పొందిన గుంటీ గంగమ్మ తల్లికి దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి గోరంట్ల రవికుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కే.గురు బ్రహ్మం స్వాగతం పలికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడికి గాయలు



దర్శి, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం యువకు డుని ఢీ కొట్టిన సంఘటన సోమవారం తెల్ల వారు జామున రాజంపల్లి పెట్రోల్ బంక్ వద్ద చోటు చేసుకుంది. కొంత సేపు తర్వాత ఆ రోడ్డున వెళ్లే వారు గమనించి 108 వాహనంకు సమాచారం ఇవ్వటంతో తీవ్ర గాయలైన యువకుడిని ప్రధమ చికిత్స చేయించి సిబ్బంది చెన్నారావు, ఈ.యం.టి గౌస్ బాషా దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఈ.వి.ఎంలపై అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఓటు వేసే దానిపై అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు ప్రకారం నియోజకవర్గంలో సెక్టార్స్ అధికారులకు, దర్శి, దొనకొండ, తాళ్లూరు మండలంలోని ఓటర్లుకు పనిచేసే విధానాన్ని ఓటర్లుకు వివరించారు. బి.ఎల్.ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

చీరాల, మేజర్ న్యూస్: ఒంగోలు కిమ్స్ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక దేశాయిపేట రామయ్య ధర్మపత్ని కోట సుబ్బమ్మ గార్ల కళ్యాణ మండపంలో సోమవారం కిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు ఉచితంగా ఈసీజీ, బీపీ, షుగర్, పరీక్షలు, కంటి, గుండె, కిడ్ని తదితర సమస్యలకు వైద్య పరీక్షలను 300 మందికి నిర్వహించారు. అనంతరం 80 మందిని ఒంగోలు కిమ్స్ హాస్పటల్‌కు మెరుగైన వైద్య పరీక్షల కోసం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ షేక్ రఫీ, డాకర్ట రామాంజనేయులు, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో 'మద్దాళి' కి స్వర్ణశివమహానంది అవార్డు,జాతీయ పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః "కళాకార్ ఆన్ ది అకేషన్ ఆఫ్ మహాశివరాత్రి" స్వర్ణ శివ మహానంది అవార్డు 2024 జాతీయ పురస్కారాన్ని చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సమితి, శ్రీ అభయ సేవా ఫాండేషన్ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావుకు హైదరాబాద్‌లోని బిర్లా




టెంపుల్ దగ్గరలోని భాస్కర్ ఆడిటోరియంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, శ్రీనివాసరావు చేతుల మీదగా అందకున్నారు. డా.మద్దాళి మాధవరావు చేస్తున్న సామాజిక సేవలు, కళా సేవలు తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు, ఈ అవార్డు రావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మద్దాళి మాధవరావు మాట్లాడుతూ  ఇప్పటి వరకు 2500 పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని, సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా వివిధ రాష్ట్రాల నుంచి 550 అవార్డులు సాదించటం జరిగిందని, అంతే కాకుండా ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు, తెలంగాణా రాష్ట్రాల నుంచి ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రముఖులచే 5 సార్లు గౌరవ డాక్టరేట్‌లు, 25 స్వర్ణపతకాలు, 25 స్వర్ణ కంకణాలతో పాటు పురస్కారాలు లభించాయన్నారు. చీమకుర్తి పట్టణంలో తన సంస్థ ద్వారా ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని, త్వరలో దాతల సహకారంతో గానగంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, అవార్డులు రావటంతో బాధ్యత మరింత పెరిగిందని ఆయన తెలిపారు. అ ఈ సందర్భంగా డా.మద్దాళి మాధవరావును పలువురు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంధ సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు అభినందనలతో ముంచెత్తారు.

## వృద్ధురాలు అనుమానాస్పద మృతి

### - డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించిన పోలీసులు

అర్ధవీడు, మేజర్‌న్యూస్: అర్ధవీడు - పాపినేనిపల్లె రహదారి సాయిబాబా గుడి దగ్గర ఉన్నటువంటి కొత్త హౌసింగ్‌లో చిన్న వెంకట లక్ష్మమ్మ (63) అనే వృద్ధురాలి మృతదేహం కలకలం రేపింది. వృద్ధురాలు మృతి చెంది రెండు రోజులు అయి ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృత



దేహంపై గాయాలు ఉండి చూడటానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. మృత దేహం నుండి దుర్వాసన వస్తుంది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసును చేదించేందుకు క్లూస్ టీం ని డాగ్ స్క్వాడ్‌ను సోమవారం రంగంలోకి దించింది. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, ఒక ప్రక్క మండల తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశంలో ఇటువంటి దారుణ పరిస్థితి జరగటం చాలా దురదృష్టకరమని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.





## వడయరాజుల ఆత్మీయ సమావేశంలో ఎరిక్షన్ బాబు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి గ్రామంలోని వడయరాజుల సంఘం భవనంలో వడయరాజు (వడ్డెర) నాయకులతో ఆత్మీయ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. వడయరాజుల సమస్యలను తెలుసుకొని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి సమస్యలకు న్యాయం చేకూరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొటికల పెద్దక్క 107వ జయంతి వేడుకలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కొటికల పెద్దక్క 107వ జయంతి కార్యక్రమం వారి మనవల్లు కొటికల బాదుర్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓలు గుర్రం పెద్దిరాజు, రమణయ్యలు హాజరై మాట్లాడుతూ తల్లితండ్రులకు అన్నం పెట్టలేని రోజుల్లో నానమ్మను గుర్తుంచుకొని 107వ పుట్టినరోజును మన ప్రభుత్వ పాఠశాలను ఎంచుకుని నిర్వహించటం అభినందనీయమని అన్నారు విద్యార్థులు చదువుతోపాటు పెద్దల యందు మర్యాదతో మెలుసుకోవడం తెలియాలని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యావంతులై ప్రయోజకులై మీ వంతు మీ పాఠశాలకు కృషిచేయాలని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుడాల రామ్మోహన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కొటికల చిన్నబాదుల్లా, కొటికల బాలబాదుర్ల, కొటికల ఆకాష్, కొటికల నారాయణరావు, దమ్ము కొండయ్య, దమ్ము చెన్నకేశయ్య, దమ్ము వెంకటన్నయ్య, పెరుమాల బాల చెన్నయ్య, కోటపాటి శేషయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంకు వద్ద సిపిఎం నిరసన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎన్నికల బాండ్ల వివరాలు ఎస్‌బిఐ వెంటనే ప్రకటించాలని కోరుతూ సోమవారం చీమకుర్తి ఎస్‌బిఐ వద్ద సీపీఎం చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేళ్లలో అమ్మిన,కొన్న వారి సమాచారాన్ని ఎన్నికల సంఘానికి ఎస్‌బిఐ అందజేయాలన్నారు. ఈ నెల 6లోపు అన్ని వివరాలను ఎన్నికల సంఘానికి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినది. సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ




విఫలమైందన్నారు. ఎస్‌బిఐ బీజేపీ మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, తొట్టెంపూడి రామారావు, బెజవాడ శ్రీను, కుమ్మిత శ్రీనివాసులురెడ్డి, పులి ఓబులరెడ్డి, శీలం ఆదినారాయణ, నల్లూరి కృష్ణయ్య, కొల్లూరి అక్కయ్య, జి.శంకర్, ఏం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరారెడ్డిపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి తూర్పు వైపున జాతీయ రహదారి వద్ద గల జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ప్రమాదంలో కందులూరు గ్రామానికి





చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన పైనం రిమోరియా, దార్ల సుశాంత్, సాయి అనువారు ఆదివారం ఉదయము ఆరు గంటల సమయంలో కందులూరు గ్రామం నుండి కొత్తపట్నం మండలం ఈతముక్కల సముద్ర స్నానానికి వెళుటకు ద్విచక్ర వాహనం మీద బయలుదేరినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం సూరారెడ్డిపాలెం ఈతముక్కల వెళ్లే మార్గం జంక్షన్ వద్ద కరెంటు స్తంభానికి ఢీకొన్న ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే పైనం రిమోరివ్ మృతి చెందినట్లు తెలిపారు. తీవ్ర గాయాలు పాలైన దార్ల సుశాంత్ ను, సాయి అనే వారిని వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. దార్ల సుశాంత్‌కు మెరుగైన వైద్యము నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే దార్ల సుశాంత్ మృతి చెందినట్లుతెలిపారు. మూడో వ్యక్తి అయినా సాయిను ఒంగోలులోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందునట్లు తెలిపారు. ప్రస్తుతం సాయి పరిస్థితి కూడా సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్సై ఏ.నాగేశ్వరరావు ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి చుట్టు ప్రక్కల వారినడిగి ప్రమాదానికి గల కారణాలను చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కందులూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు కాలేజీ యువకులు ప్రమాదంలో చనిపోవడంతో, మరొక యువకుడు పరిస్థితి సీరియస్ గా ఉండటంతో కందులూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.





## ఉచిత కంప్యూటర్ కోర్సును సద్వినియోగం చేసుకోండి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అద్వర్యంలో స్థానిక మండల పరిధిలోని యేండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో 3 నేలల పాటు ఉచితంగా కంప్యూటర్ కోర్సు శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ యాదవ్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ కంప్యూటర్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మహిళలు అర్హులన్నారు. వివరాల కోసం 9963005209ను సంప్రదించాలని కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆదివారం మేదరమెట్లలో జరిగిన సిద్ధం బహిరంగ సభ తోపులాటలో మృతిచెందిన ఒంగోలుకు చెందిన మురళీకృష్ణ అనే పారిశుద్య కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, పిల్లలను ఆదుకోవాలని కోరుతూ చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ నగర్ నుండి మునిసిపల్ కార్యాలయం వరకు నల్ల బాడ్జీలు పెట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య, పట్టణ అధ్యక్ష కార్యదర్సులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, పట్టణ నాయకులు కోటేశ్వరరావు, నరసయ్య, చెన్నమ్మ, అరుణ, కోటేశ్వరి, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, విజయ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ లతో సమావేశం

### - బుర్రా మధుసూదన్ యాదవ్





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ బూత్ లెవెల్ ఏజెంట్ లతో నియోజకవర్గం వైయస్సార్ సిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఫలితాలు రావాలంటే బూత్ లెవెల్ ఏజెంట్ లు క్రియాశీలక పాత్ర పోషించితేనే సాధ్యం అవుతుంది అని అన్నారు. ముఖ్యమంత్రి ద్వారా లబ్ది పొందిన వారు ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా ఎప్పుడు జగనన్నకు ఓటు ఎప్పుడు వేద్దామా అని ఎదురు చూస్తున్నారు అని అన్నారు. బూత్ లెవెల్ కమిటీలు క్రియాశీలకంగా పనిచేస్తే జగనన్న కల సాకారం అవుతుందని ఆయన మాట్లాడుతూ అన్నారు. ప్రతి బూత్ నందు అరవై శాతం ఓట్లు ఫ్యాన్ గుర్తుకు పోల్ అయ్యేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ,జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పరిశీలకులు సానికొమ్ము రంగనాయక రెడ్డి , జిల్లా నాయకులు డి.సిహెచ్.మాలకొండయ్య, సచివాలయం కన్వీనర్లు కె.వెంకటేశ్వర్లు బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ పాల్గొన్నారు.

## సంజీవని అనాధాశ్రమంకు సామాన్లు అందచేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నూర్బాష ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ ప్రారంభ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీలో సంజీవని అనాధ ఆశ్రమమునకు వేసవి కాలం సందర్భంగా ఎయిర్ కూలర్, వంట పాత్రలు మొత్తం పదివేల రూపాయలు సామాన్లు నిర్వాహకులు రాజశేఖర్ కు అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి (టీచర్) మాట్లాడుతూ మా సంస్థ అనాధలకు దిక్కులేని వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని, అలాగే ప్రతిఒక్కరు ఇలాంటి ఆశ్రమాలకు చేతనైనతా సంహాయం చేయాలనీ కోరుతూ అనాధల సేవే అల్లాహ్ సేవ అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఖాదర్ బాషా, కరిష్మా, కాసింబి, బాబా ఖాదర్, దూదేకుల దస్తగిరి, సంజీవని ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



## 120 సం.రాల పురాతన బావి పునర్నిర్మాణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలోని గణపతి కళామందిరం (స్టేజి) వీధిలో దాదాపు 120 సం.ల క్రితం పురాతన బావిని పునర్నిర్మించి శనివారం ప్రత్యేక పూజలతో ప్రారంభించడం జరిగింది. ఇది శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఉపాసకులైనబ్రహ్మశ్రీ యారాసు గణపతి స్వామి తన సొంత స్థలములో (సుమారు రెండు సెంట్లు) మంచినీటి బావిని నిర్మించి అక్కడ నివసిస్తున్న ప్రజల కొరకు అంకితం చేశారు. ఈ సందర్భంగా దాతలు యారాసు చిట్టెయ్య మనుమలు యారాసు గణపతి



(విశ్రాంత ఏఇ) మాట్లాడుతూ ఈ బావిలో ఉన్న జలధార చాలా శ్రేష్టమైనదని, చాలా దూరాల నుండి కూడా ప్రజలు వచ్చి మంచి నీటిని ఉపయోగించుకునేవారని, అలానే పండుగ పర్వదినాలలో శివాలయంలోని శివ లింగమునకు అభిషేకం కొరకు అర్చకులు ఈ బావినీటిని మేళతాళములతో తీసుకెళ్లి స్వామిని అభిషేకించడం జరిగింది. నేటి ఆధునిక యుగంలో బోరులు, మోటార్లు మాత్రమే వాడుచున్న పరిస్థితులలో ఆ బావిని ప్రజలు వదలకుండా వినియోగించడం గమనించిన యారాసు గణపతి స్వామి మనువడు విశ్రాంత ఏఈ యారాసు గణపతి సంతానం స్థలదాతమని మనువళ్ళు నాలుగో తరానికి చెందిన సుధాకర్, ఫణీంద్రలు ఈ బావిని ప్రస్తుత కాలానికనుగుణంగా ఆధునికరించడం జరిగింది. యారాసు గణపతి స్వామి వారసులు తమ పూర్వికుల మంచి సంకల్పములను కొనసాగించడాన్ని పంచాయితి సెక్రటరి, పందిళ్లపల్లి గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూ ఈ జలధార నీటి సాంద్రత పలచగా తేలికగా ఉండటం ఈ బావిలోని నీరు విశిష్టత అని, యారాసు గణపతి స్వామి వారసులు తమ పెద్దల సంకల్పాన్ని కొనసాగించడం ఆనందకరమని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు యారాసు గణపతి, మల్లేశ్వరి, సుధాకర్, ఫణీంద్ర, యారాసు వెంకటస్వామి, చంద్రమౌళి, పి.మల్లేశ్వరరావు, పృధివి చంద్రమోహన్, యారాసు వెంకటేశ్వర్లు, గ్రామ దేవాంగ పెద్దశెట్లు, స్థానికులు పాల్గొన్నారు.

## పోర్టు నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: పోర్టునిర్వాశితులుగా ఉన్న కర్లపాలెం లో 14మందికి, సాలిపేట ఎస్సీ కాలనీ లో 84మందికి, వెంటనే ప్యాకేజీ నగదు చెల్లించాలని, కందుకూరు సబ్ కలెక్టర్ జి. విద్యాధరి కు ఆయా గ్రామాల నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. అలానే, సర్వే చేసే సందర్భాలలో, వలస వెళ్లిన నిర్వాసితులకు, 18మంది, సాలిపేట ఎస్సీ కాలనీ వాసులకు, విచారణ చేసి, ప్యాకేజీ లిస్టు లో



చేర్చాలని వినతి పత్రం లో తెలిపారు. కర్లపాలెం, ఆవులవారి పాలెం, మొండి వారి పాలెం , సాలిపేట గ్రామాలలో, 18సంవత్స రాలు నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వాలని పేర్కొన్నారు. దీనిపై సబ్ కలెక్టర్ స్పందిస్తూ, రెండు రోజులలో ప్యాకేజీ డబ్బులు, వారి ఖాతాలలో జమ చేస్తామని, వచ్చిన నగదును, సక్రమంగా వినియోగించు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య చాపల శ్రీను వాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సాలిపేట, చే వూరు స్వామి బాపట్ల,కాలే షా, మస్తాన్ రావు, కర్లపాలెం కాపు చాపల ఏడుకొండలు, చే వూరు ప్రమోద్, కిషోర్, కృపమ్మ, చెంచమ్మ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కనుమల అడవులలో పరిశోదనకు టిఆర్ఆర్ అధ్యాపకుడినికి అనుమతి

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ ఎన్ తిరుపతి స్వామికి ఆంధ్ర ప్రదేశ్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అండ్ వైల్డ్ లైఫ్ వారి నుండి తూర్పు కనుమలలోని నల్లమల మరియు శేషాచల అడవులను సందర్శించుటకు, అక్కడ ఉన్న వృక్ష సంపద, జీవ వైవిధ్యాన్ని అధ్యయనము చేయటానికి అనుమతి ఇవ్వడం జరిగినది. కడప, వెంకటగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న వృక్ష శాస్త్ర అధ్యాపకుల బృందానికి డాక్టర్ తిరుపతి స్వామి సారథ్యం వహిస్తారు. ఈ అనుమతి ఈ సంవత్సరం మార్చి 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు ఇవ్వడం జరిగినది. ఈ సంవత్సర కాలంలో వీరు తూర్పు కనుమలలో గల అరుదైన వృక్ష సంపద యొక్క ఔషద గుణాలను అధ్యయనం చేసి, తద్వారా మానవాళికి ప్రయోజనం చేకూర్చేందుకు ఈ క్షేత్ర స్థాయి పర్యటన ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. రవి కుమార్ తెలియజేశారు. ఇటీవలే ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వారు కళాశాల ఇతర మూడు విభాగాలతో పాటుగా వృక్ష శాస్త్ర విభాగానికి కూడా పరిశోధన కేంద్రం ను కేటాయించడం జరిగింది. డాక్టర్ తిరుపతి స్వామికి రీసెర్చ్ గైడ్ షిప్ ను మంజూరు చేశారు.



## సొంత నిధులతో పైపులైన్ మరమ్మతు పనులు

పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక విశ్వనాధపురంలో 17వ వార్డులో సాగర్ పైపులైన్ మరమ్మతులకు గురై ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. సమస్య తీవ్రతను గుర్తించిన మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్.మస్తాన్‌వలి తన సొంత నిధులతో పైపులైన్ మరమ్మతు పనులను చేయించాడు. సదరు పనులను షేక్.రియాజ్, నాసర్‌వలి దగ్గరుండి పనులను చేయించారు.



## సెల్ఫ్ ఫారం -7 పై ఓటర్ల ఆందోళన

అద్దంకి, మేజర్ న్యూస్: సెల్ఫ్ ఫారం -7 రాకతో ఓటర్లలో ఆందోళన పెరిగింది. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, పురపాలక సంఘ పరిధిలోని బాధిత ఓటర్లు స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్దకు సోమవారం ఉదయం చేరుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1099 దరఖాస్తులు ఫారం -7 రాగా అందులో 90శాతం పైగా తెదేపా సానుభూతిపరులై ఉండటం విశేషం. అద్దంకి మండలంలోని దేనువకొండ గ్రామంలో 357 దరఖాస్తులు రావటం గమనార్హం. ఎటువంటి ఆధారాలు లేని ఫారం 7 గురించి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయటాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి ప్రశ్నించారు. తమకు ఎక్కడా రెండో ఓటు లేదని స్పష్టం చేశారు. తమ



ప్రమేయం లేకుండా తమ పేరుతో దరఖాస్తులు ఎవరు పెట్టారో తేల్చాలన్నారు. లేకుంటే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని లేకుంటే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన విచారణ జరిపించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునీల్ కుమార్ ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని రకాల అర్హతలు ఉన్న తమ ఓటు ఎక్కడ తొలగిస్తారు అని ఆందోళన వ్యక్తం చేస్తూ వారి వద్ద గల ఆధారాలను చూపించారు. దీనిపై స్పందించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించడం అంత సులభమైన పని కాదన్నారు. దరఖాస్తు అందిన తర్వాత అన్ని రకాల విచారణలో జరిపి తగు నిర్ణయం తీసుకుంటామని ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత బి ఎల్ ఓ లను పిలిచి విచారిస్తామని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పని చేసే విధంగా చూయిస్తామని హామీ ఇచ్చారు.

## తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు

మర్రిపూడి,మేజర్‌న్యూస్ : శ్రీపృధులాపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంనకు రాకపోకలు సాగించేందుకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈపనులను





రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి పరిశీలించారు. రూ. 8.50 కోట్ల ఆర్డీఎఫ్ నిధులతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ముందుగా వీరు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుప్పం చిన్న కొల్లారావు, భార్గవ్ కన్‌స్ట్రక్షన్ చైర్మన్ మధు, మర్రిపూడి సర్పంచ్ కదిరి భాస్కరరావు, దేవస్థానం ఇఓ శ్రీనివాసరావు, వైసీపీ యువ నాయకులు ఇనుకొల్లు మాదిరెడ్డి, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి వేంపాటి పోలిరెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మాచేపల్లి నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఈదుమూడి రవిప్రసాద్, నరసింహస్వామి, దేవస్థానం కమిటీ సభ్యులు బరువూరు శాస్త్రి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ హోమ్లీ ఫుడ్ హోటల్ ప్రారంభోత్సవంలో దామచర్ల, షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులో నూతనంగా నెలకొల్పిన శ్రీ లక్ష్మీ హోమ్లీ ఫుడ్ హోటల్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో టిడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ముందుగా అతిథులను హోటల్ నిర్వహకులు బొడ్డపాటి వెంకట్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ కొత్త కొత్త రుచులను ఒంగోలు ప్రజలకు అందించేందుకు హోటల్‌ను ఏర్పాటు చేయడం ఆనందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి టీడీపీ ఇంచార్జి గోరంట్ల రవికుమార్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి**

**24వ డివిజన్ టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో దామచర్ల**

**దామచర్ల గెలుపుకు సమన్వయంలో కృషి చేయాలి : షేక్ రియాజ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: బూత్ స్థాయి నుండి సమన్వయంతో పని చేస్తూ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ క్యాడర్ కు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలో 24వ డివిజన్ బండ్లమిట్ట వద్ద డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్. రియాజ్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే ఎలక్షన్స్ మన బావితురాల భవిష్యత్తు కోసం జరగబోతున్నవి, మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అయిన నేను పోటీ చేయుచున్నాను, తప్పక మీరందరూ కూడా సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించవలసిందిగా మనమని చెప్పి సందర్భంగా కోరడం జరిగినది. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఈ డివిజన్ నందు 5.86 కోట్లతో నేను అభివృద్ధి చేయడం జరిగినది, ఈ వైసీపీ ప్రభుత్వంలో రూ 10 లక్షలు కూడా ఖర్చు చేసిన పాపనుపోలేదు, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఆలోచించి నిర్ణయాన్ని తీసుకోవాల్సిందిగా మనమని సందర్భంగా ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, బండారు మదన్, జడా బాల నాగేంద్ర, సింగల్ శెట్టి మంగా, సింగల్ శెట్టి అశోక్, మలిశెట్టి శ్రీనివాసులు, మిరియాల కృష్ణ, గోవిందు వెంకటేష్, ఆర్ల వెంకటరత్నం, మేదరమెట్ల పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలి:డిఆర్వో



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్ "కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 180అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆమె చెప్పారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకుగల కారణాలను వారికి స్పష్టంగా వివరించాలన్నారు. ఒకే సమస్య పై అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని ఆమె చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికా రులకు పంపాలన్నారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా అర్జీలను పరిష్కరించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను డి.ఆర్.ఓ. ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడారు. పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామం నుంచి కె. వెంకటేశ్వర్లు ఫోన్ చేశారు. తమ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని డి.ఆర్.ఓ. ని కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని పెద్దారవీడు మండల తహాశీల్దారు డి.ఆర్.ఓ ఆదేశించారు. కంభం మండలం, తురిమెళ్ల గ్రామం నుండి కె.రామప్రసాద్ ఫోన్ చేసి తమ భూమిని సర్వే చేయించవలసినదిగా డి.ఆర్.ఓకి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కంభం మండల తహాశీల్దార్ను డి.ఆర్.ఓ ఆదేశించారు. కంభం మండలం, తురిమెళ్ల గ్రామం నుంచి ఎం. శ్రీకాంత్ ఫోన్ చేశారు. తాను కెనరాబ్యాంకు నుంచి రుణం తీసుకున్నానని, రుణం చెల్లించినా కూడా పెనాల్టీ వేశారని, న్యాయం చేయమని డి.ఆర్.ఓ.ని కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, ఝాన్సీలక్ష్మీ, లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యం:కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాలలోని మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యంగా "లభ పతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. అన్ని జిల్లాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నుంచి కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం 1,375 స్వయం సహాయక సంఘాల లఖ్పతి దీదీలకు రూ.118,21,00,000లు, 14 స్వయం సహాయక సంఘాల లఖతి దీదీలకు రూ.20 లక్షల సి.ఐ.ఎఫ్/వి.ఆర్.ఎఫ్. రుణాలను వీరు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ స్వయం సహాయక సంఘాలలోని మహిళల కుటుంబాలకు సుస్థిరమైన జీవనోపాధి కల్పించి ఏడాదికి లక్ష రూపాయలకు పైగా నికర ఆదాయం వచ్చేలా చూడడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. పి.ఎం.ఈ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఈ., బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. జిల్లాలో మొదటి విడతలో భాగంగా రాబోయే ఏడాది కాలంలో లక్ష కుటుంబాలలోని మహిళలను లఖ్పతి దీదీలుగా చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే వ్యాపారం చేస్తున్న, ఔత్సాహిక మహిళలకు ఈ విధమైన ఆర్థిక సహాయం చేయడం ద్వారా వారిని లక్షాధికారులుగా మారుస్తామన్నారు. విజయవంతంగా వ్యాపారంలో రాణిస్తున్న 20 మంది మహిళలకు ఈసందర్భంగా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందించారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**తెలుగుదేశం, జనసేన, బిజెపి వేమూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపు**



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్:రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి వేమూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. సోమవారం అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని సూపర్ 6 కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు.పథకాలపై వారికి అవగాహన కల్పించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి మొదటి కృష్ణుడిగా, ఇక్కడ మంత్రిగా పని చేసిన మెరుగ నాగార్జునను రెండవ కృష్ణుడిగా,ప్రస్తుత వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబును మూడవ కృష్ణుడిగా అభివర్ణించారు. వేమూరు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి శూన్యమైందని, వైసిపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అటకెక్కించిందన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశంపార్టీ అధినేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రచార పర్వంలో దారి పొడవునా ఆనంద్ బాబుకు ప్రజలు నీరాజనాలు పలికారు.

## దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 27వ డివిజన్‌లో డివిజన్ చెందిన వైసీపీ నాయకులు షేక్ ఖాజావాలి, సయ్యిద్ జమ్మిల్, షేక్ చాన్ బాషా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితోపాటు వారి అను చరులు సుమారుగా 40 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. అలాగే 9వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీకు చెందిన పావులూరి అయ్యప్ప, అడపా రఘు, అడపామల్లి, పావులూరి ఏలియ్యలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు సుమారుగా 50 మందికీ జనార్ధన్, కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యర్రగొండపాలెం వైకాపా అభ్యర్థి చంద్రశేఖర్ కు ఘనస్వాగతం



త్రిపురాంతకం, .మేజర్ న్యూస్. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గ వైకాపా అభ్యర్థిగా పోటీ చేయనున్న తాటిపర్తి చంద్రశేఖర్ కు మండలంలోని గణపవరం గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గణపవ రం గ్రామ పురవీధుల్లో ప్రజలను నేరుగా ఇంటి వద్దకు వెళ్లి తనను పరిచయం చేసుకొని చంద్రశేఖర్ తనను గెలిపించవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా వీధుల్లో కొందరు మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. అనంతరం అధికార పార్టీ గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ నూనె శ రభా రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు గంట పెదనారాయణ రెడ్డి మాజీ ఎంపీటీసీ పీ వెంకయ్య గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి మునుకూరి వెంకటేశ్వర్ రెడ్డి లు గ్రామంలో ఏర్పాటు చేసిన వేదికపై బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ లో మండల పార్టీ అధ్యక్షుడు సింగారెడ్డి పోలిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ ఎంపీపీ సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి సొసైటీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామంలో గల దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బహిరంగ సభ నిర్వహించారు ఈ సభలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను గణపవ రం గ్రామంలోనీ పురవీధుల్లో తిరిగి స్వయంగా చూశానని అందుకు తన వంతుగా మన పార్టీ అధికారం లోకి రాగానే గ్రామంలోని రహదారులను మరమ్మతు చేస్తానని ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తనను ఇంతగా గౌరవించి గ్రామ సమస్యలు తీసుకువచ్చినందుకు బాధ్యతగా గ్రామ అభివృద్ధికి పాటుపడతారని చంద్రశేఖర్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తాను మీలో ఒకడిని మాత్రమేనని తనకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ సమన్వయకర్తగా అభ్యర్థిగాటికెట్ ఇచ్చి మీ వద్దకు పంపాడ ని అందుకు తన వంతు గణపవరం గ్రామ ప్రజలను ఎన్నటికీ మరువని చంద్రశేఖర్ గ్రామ ప్రజల హర్షధ్వానాల మధ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం చంద్రశేఖర్ వెంట వచ్చిన నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు గణపవరం మాజీ సర్పంచి శరభ రెడ్డి గ్రామనాయకులు భోజన సదుపాయం కల్పించారు.



# ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిన 30 కుటుంబాలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కొప్పరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మస్తాన్వలి 30 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఎమ్మెల్యే గొట్టిపాటికి అండగా ఉంటూ టిడిపి గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరు వాసు రెడ్డి ఆ ఎ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికాకుండగానే పూర్తి అయినట్లు చూపించడం అన్యాయం

## - బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండా గానే పూర్తయినట్లు చూపించి ప్రజల్ని మోసగించడమే తప్ప ఏమీ లేదని బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, లంక దినాకర్ తెలిపారు. సోమవారం మండలలోని కొత్తూరు గ్రామ వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను సోమవారం దోర్నాల బిజెపి మండల కన్వీనర్ సురవరపు గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు అధికార ప్రతినీదీ లంక దినాకర్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరీ రామచంద్రారెడ్డిలు సోమవారం ప్రాజెక్టు సందర్శించారు. ఈ సందర్భంగా నిజ నిర్ధారణ కమిటీ వారు ప్రాజెక్టును సందర్శించి, విలేకరులతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ఈరోజు ప్రాజెక్టు సందర్శించడం జరిగిందని, బిజెపి రాష్ట్ర అధికారప్రతి నిధి తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామ వద్ద గల వెలుగొండ ప్రాజెక్టు వద్ద బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు, కాలువలు పూర్తయింది అంటూ జాతికి అంకితం చేసాము,అని ఆర్భాటాలు చేసి జగన్ ప్రజలను మోసం చేశారు.10వేల మంది నిర్వాసితులను రోడ్డున పడేసి వారి శవాల దిబ్బపై పైలాన్ ఆవిష్కరించారు.లిదోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు వద్ద బుధవారం జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాం అంటూ చేసిన ఆర్భాటం ప్రజలను మభ్యపెట్టడమేనంటూ,తెలిపారు.. పశ్చిమ ప్రాంత ప్రజలు, రైతుల ఓట్లు దండుకోవడం కోసమే జగన్నాటకం ఆడుతున్నారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే నీళ్లు ఇవ్వకుండా ఎలా పూర్తయింది అంటూ వ్యాఖ్యానించారు. రైతులకు సాగునీరు లేదు,తాగు నీరు లేదు అని తెలిపారు. కనీ గిరి ప్రాంతానికి నీరుస్తామని, వాగ్దానాలు పలికారు, కనీగిరి ప్రాంతవాసులకు నిరాశ మిగిలిందని తెలియజేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడైనా ప్రాజెక్టు పూర్తి అయితే నీళ్లు ఇచ్చి జాతికి అంకితం చేస్తారని కానీ ఈ బట్టన్ల ముఖ్యమంత్రి పూర్తికాని ప్రాజెక్టు, పూర్తికాని కాలువలు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాననడం విడ్డూరం ఉందన్నారు. వైసిపి మాయమాటలు నమ్మి పరిస్థితిలో ప్రజలు లేరని, వచ్చే ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యేలను చిత్తుచిత్తుగా ఓడించి నీ జగన్ నాటకానికి తెర దింపుతారని తెలిపారు. ప్రాజెక్టు నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా, ప్రాజెక్టు ఎలా పూర్తవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకుడు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు వీరారెడ్డి అద్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు, కల్యాణ చక్రవర్తి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శాసనాల సరోజినీ, బిజెపి అధ్యక్షులు పివి శివారెడ్డి, రాష్ట్ర నాయకులు తొగంటి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు గ్రందే సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య తెలియజేశారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 31లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన నమూనా దరఖాస్తును పాఠశాలలో అందజేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలు చూపిన ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం ఆరవ తరగతిలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలకు 9492274832, 9492490778, 8309275691, 9640116080, 8688631854 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# యంపి మాగుంటను కలసిన గోరంట్ల



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసరెడ్డిని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. మాగుంట రాఘవ రెడ్డి ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. నియోజక వర్గంలోని రాజకీయ పరిస్థితులు పై మాట్లాడుకున్నారు. అనంతరం యంపి శ్రీనివాస రెడ్డి, రాఘవ రెడ్డిని రవి కుమార్ ఘనంగా సన్మానించారు.

# నేడు వైసీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం 9.30 గంటలకు కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నారాయణస్వామి దేవస్థానంనకు భూమివిరాళం

## - దాతలను అభినందనలు తెలిపిన చైర్మన్, ఇఓ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానానికి కోవిలంపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి బాలిరెడి (లేటు)శివరామసుబ్బమ్మ కుమారుడు నారాయణరెడ్డి కుమారులు నవీన్ రెడ్డి శ్రీమతి ప్రవళిక దంపతులు నిఖిల్ రెడ్డి దేవస్థానం దక్షిణవైపున ఉన్న 0.32 సెంట్ల స్వంతభూమిని శ్రీనారాయణస్వామి దేవస్థానం వారికి విరాళంగా భూదానంచేసి అందుకు సంబంధించిన భూమిఅప్పగింత అంగీకార పత్రాలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజ నరసింహాబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణలకు అందజేశారు. ఈసందర్భంగా విలువైన భూమిని స్వామివారికి విరాళంగా అందజేసిన దాతలకు చైర్మన్, ఇఓ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపి స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేయగా అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాతలు దుగ్గిరెడ్డి నవీన్ రెడ్డి, ప్రవళిక దంపతులు దుగ్గిరెడ్డి నిఖిల్ రెడ్డి, చైర్మన్ చినఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి, గోను రాజశేఖరరెడ్డి, అర్చకులు సత్యనారాయణశర్మ, ప్రసాద్ శర్మ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ వేలం ద్వారా రూ.7.02 లక్షలు ఆదాయం

కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలక రెవెన్యూ విభాగమునకు సంబంధించి 2024-25 సంవత్సరానికి



కూరగాయల మార్కెట్, చేపలు, మాంసం అంగళ్ళకు సోమవారం వేలంపాటలు జరిగాయి.పురపాలక సంఘం కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ టి.వి.రంగారావు ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహించారు. కూరగాయల మార్కెట్ పాటను షేక్ నాయబ్ రసూల్ రూ. 7.02 లక్షలు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పాట దక్కించుకున్నవారు గజిట్‌లో పేర్కొన్న దాని ప్రకారం మాత్రమే డబ్బులు వసూలు చేయాలన్నారు.

# విద్యుత్ తీగలు తెగి కాలిపోయిన పంట



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్ల చెరువు గ్రామంలో విద్యుత్ తీగలు తెగి నిప్పులు వచ్చి పశువుల మేత కోసం సాగుచేసిన పంట కాలిపోయింది మండలంలోని ఇళ్లచెరువు గ్రామానికి చెందిన పాతకోట దీపక్ రెడ్డి పాతకోట పుల్లారెడ్డి తెలిపిన వివరాల మేరకు పశువుల మేత కోసం రెండు ఎకరాల్లో చొప్ప పంటను సాగు చేశారు. ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు తీగలు తెగిపంట పొలంలో పడడంతో రెండు ఎకరాలు పంట రెండు బోర్లు డ్రిప్పు పరికరంలో కాలిపోయినవి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసనను తెలిపారు. రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పార్ట్ టైం ఫెడరేషన్ జేఏసీ పిలుపు మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ తమ రావాల్సిన జనవరి ,ఫిబ్రవరి నెలలో పెండింగ్ వేతనాల కోసం, నిరవధిక సమ్మెలో ఇచ్చిన హామీలను జీవోల రూపంలో వెంటనే విడుదల చేయాలని కోరారు. లక్ష్మి పాల్గొన్నారు.

## ఒదులవాగుపల్లి పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం



రాచర్ల, మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు రాచర్ల మండలంలోని మేడంవారిపల్లి, అచ్చంపల్లి, ఒదులవాగుపల్లి గ్రామంలో టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అశోక్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల తెలుగుదేశం నాయకులు, ఒదులవాగుపల్లి పంచాయతీ, మేడంవారిపల్లి, అచ్చంపల్లి, ఒదులవాగుపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలో వెంకట సుబ్బయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని మెప్మా కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ 'పాముల వెంకటసుబ్బయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతు అత్మ విశ్వాసం ఆశావహ దృక్పథంతో ముందడుగు వేసి ప్రతి రంగంలోనూ మహిళలు విజయం సాధించాలని పిలుపునిచ్చారు. తదుపరి మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ పంచాయతీ వైస్ చైర్మన్ కాతాదిపిక, గిద్దలూరు పంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్స్ పెద్దవలి, సిటీ మిషన్ మేనేజర్ ప్రసాద్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: కామినేని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని ఆరుంబాక గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరావు అన్నారు. సోమవారం జాతీయ సేవా పథకంలో భాగంగా మొక్క లు నాటే కార్యక్రమం, ఓటు హక్కు పై ఇంజనీరింగ్ కళాశాల వారు ప్రత్యేక శిబిర ఏర్పాటు చేసామన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత క్రింద మొక్కలు నాటారు. ఆరంబాక పంచాయతీ పరిధిలోని యేమినేని వారి పాలెం గ్రామంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ మరియు రైతు భరోసా కేంద్రం వద్ద నేలను సదును చేసి ఆవరణలో ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. 50కు పైగా మొక్కలను నాటారు. అదేవిధంగా కావూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 150 మొక్కలు నాటేమ న్నారు. అనంతరం గ్రామాల్లో ఓటు హక్కు వినియో గతపై ప్రజలకు ఉదాహరణ కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కే.కృపావతి డాక్టర్ వీరప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రామంలో సోమవారం బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ శాసనస భ్యులు, 2024లో జరగబోయే ఎలక్షన్లలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడు తూ వైయస్సార్సీపి ప్రభుత్వం చిత్తు చి త్తుగా ఓడిపోయి అడ్రస్ లేకుండా పో యే రోజులు దగ్గరపడ్డాయని, అరా చక పాలన అంతమొందాలంటే, ప్రజలు సుఖసంతో షాలతో ఉండాలంటే, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, అధినాయకుడు, పవన్ కళ్యా ణ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సంతనూత లపాడు నియోజకవర్గంలో టిడిపి, జనసేన నాయకు లు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి, నన్ను ఆశీర్వది ంచి, నన్ను అఖండ మెజారిటీతో గెలిపించి, శాసనసభకు పంపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు మాట్లాడుతూ వైయస్సార్సీపి గ్రాఫిక్‌తో పెట్టే సభలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రంలో అభివృద్ధి అనేది కనుచూపుమేరలో లేదని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారని, అమాయక ప్రజలను ఇంత మోసంగా వంచించే ముఖ్యమంత్రి ఇంతవరకు ఎవరూ లేరని, ఇక రారని వైయస్సార్సీపి ప్రభుత్వాపై నిప్పులు చెలరేగారు. గ్రామం అభివృద్ధి పథంలో7 నడవాలంటే, సామాజిక న్యాయం జరగాలంటే, పేదరికం నిర్మూలించా లంటే, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి విజయ్ కుమార్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆడా క స్వాములు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్ర మణ్యం, జనసేన పార్టీ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ7 అభిమానులు, యూనిట్ ఇంచార్జి పారా నరసింహారావు, గ్రామపార్టీ అధ్యక్షులు పోకూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి దేవభక్తుని ప్రసాదరావు, తుమ్మల సుధాకర్ రావు ,అడ్డాల రవి బాబు, వీరగంధం సాంబశివరావు , సాదినేని చలపతిరావు ,సాదినేని వెంకటేశ్వర్లు , నీలం సురేష్, అలుగుమూల శ్రీను, వెంకట సుబ్బారావు, కొప్పోలు అంకమ్మ రావు, గుంజి చలపతి, జన సేన మండల అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మ ణ్యం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేస్ కాలేజికి బెస్ట్ స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనాబులర్-ఇన్‌స్టిట్యూట్ అవార్డు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 9, 10వ తేదీల్లో అనంతపురంలో జరిగిన స్టార్టప్ జాత అనే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం వారిచే నిర్వహించబడుతున్న అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో నీతి ఆయోగ్ చైర్మన్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఫౌండర్ డా.రమణన్ రామనాథన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ఇడిసి డీన్ డా.ఏలియా తగరం, డా.యం. వెంకటేశ్వరరావు, ఇంక్యుబేషన్ మేనేజర్ అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించి మరింత అభివృద్ధి పథంలో రాణింపగలరని కోరారు.

## ప్రమోషన్స్ కోరుతూ అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాజకీయ ఒత్తిళ్లతోనే అంగన్వాడీలకు ప్రమోషన్స్ ఇవ్వడం లేదని సి ఐ టి యు నాయకులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన మద్దిపాడులో ప్రమోషన్స్ గురించి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ సంతనూతలపాడు మండలంలోని గుమ్మనంపాడు పంచాయతీ పరిధిలోని బొడ్డపాటి వారి పాలెంలో గత పదేళ్లుగా గంగవరపు గోవిందమ్మ అంగన్వాడి ఆయాగా విధులు నిర్వహిస్తుందన్నారు. అక్కడ పనిచేసే టీచర్ రిటైర్డ్ అయ్యి ఐదేళ్లు అయిందన్నారు. హెల్పర్‌గా పనిచేసే వారికి వర్కర్‌గా ప్రమోషన్స్ ఇవ్వాలని జీవో ఉన్న అది అమలు కావడం లేదన్నారు. అక్కడ పనిచేసే గోవిందమ్మకు ప్రమోషన్ ఇవ్వాలని ఐదేళ్లుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో కోర్టు జీవో ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని పర్మిషన్ ఇచ్చిందని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో సిడిపిఓ ప్రమోషన్ లెటర్ ఇవ్వడం లేదని చెప్పారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రమోషన్స్ ఇచ్చేవరకు తమ దీక్షలు ఆపేది లేదని స్పష్టం చేశారు. నిరసన చేసిన వారిలో అంగన్వాడీలు గోవిందమ్మ, తదితరులు హాజరయ్యారు.

## అంగన్‌వాడీలో పౌష్టికాహారంపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: పోషణ పక్షోత్సవ కార్యక్రమం సోమవారం వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని దేశాయిపేట సెక్టార్ నందు కల జీవరక్ష నగర్ అంగనవాడి కేంద్రం నందు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఏసీడీపీఓ సుచిత్రమాట్లాడుతూ పోషక ఆహారం తీసుకుని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. అందులో బాగంగా తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించి, తదుపరి రాగి, జొన్న, సజ్జ పిండిలతో దోశలు, బూరెలు, రొట్టెలు మొదలగునవి తయారుచేసే విధానాన్ని తల్లుల్లకు చేసి చూపించటం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించారు చివరిగా ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించటం జరిగింది. సూపర్వైజర్ ఎస్.లీలావతి, అంగన్వాడీ కార్యకర్తలు ఎన్.పూర్ణిమ, ఎమ్.పద్మ, బి.వరలక్ష్మి, టి.లక్ష్మి సుజాత, డి.శారద, జి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

## జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో వేగేశన



కర్లపాలెం, మేజర్ న్యూస్.జడ్పిటిసి, తెలుగుదేశం పార్టీ నాయకులు పిట్ల వేణుగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,షేక్ బాజి ,పిట్ల వసంతరెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, కట్టా సుజాత ,రావి రాంబాబు రెడ్డి ,పానుగంటి సురేష్ బాబు జనసేన పార్టీ నాయకులు నామన శిమన్నారాయణ ,శ్రీకృష్ణ పాల్గొన్నారు.

## ఈవిఎంల వినియోగంపై అవగాహన



కొండపి, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను (ఈవిఎం)ల వినియోగంపై ఓటర్లకు అవగాహనా కల్పించి న్నట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో) అరవకుమార్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక తహసీల్దార్ (ఏఈఆర్వో) బి.కిరణ్ కుమార్ సెక్టార్ అధికారి సురేఖలు కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈవిఎంలతో ఓటు ఎలా వేయాలో, వివి పేట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లను ఎలా ఉపయోగించాలో అనే దాని మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు 50 మంది ఓటర్లు డమ్మీ ఓటు వేసి ఇవియంల మీద ఓటు ఎలా వేయాలో తెలుసుకున్నారు.

## విగ్రహావిష్కరణకు దద్దాలను ఆహ్వానించకపోవడం తగదు

- వైకాపా నేత గంటా రమణయ్య

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని కొత్తూరు ప్రాంతం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన వైయస్సార్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యే, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆహ్వానించక పోవడం తగదని వైకాపా నియోజకవర్గ నాయకులు గంటా రమణయ్య అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని గంటా రమణయ్య క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ కొత్తూరు వద్ద వైయస్సార్ విగ్రహాన్ని సాక్షాత్తు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించిన కార్యక్రమానికి వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ను ఆహ్వానించక పోవడం సరికాదన్నారు.